teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 341 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 14 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల ` 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగులకు శుభవార్త చెప్పనున్న కేంద్రం

**హెచ్ఆర్ఏ సవరించే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం**

**రేట్లు సవరించాలని 7వ వేతన సవరణ కమిషన్ వెల్లడి**



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 13 (తీన్మార్ న్యూస్): సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగులకు కేంద్రం శుభవార్త చెప్పనుంది. హెచ్ఆర్ఏ (హౌస్ రెంట్ అలవెన్స్) సవరించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. త్వరలోనే దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సమాచారం. డీఏ 50శాతానికి చేరిన నేపథ్యంలో ఎక్స్ కేటగిరీ నగరాల ఉద్యోగులకు 30శాతం, వై కేటగిరీల ఉద్యోగులకు 20శాతం, జెడ్ కేటగిరీ ఉద్యోగులకు 10% రేట్లు సవరించాలని 7వ వేతన సవరణ కమిషన్ గతంలో వెల్లడించింది.


## వరంగల్ ఎంపీ అభ్యర్థి నిర్ణయంలో

# కేసీఆర్ స్ట్రాటెజీ..?

**త్రిముఖ పోరులో బీఆర్ఎస్ గెలుపుపై తీరని సందేహాలు**


**అద్భుత వ్యూహాలు పన్నే కేసీఆర్ వెనుకబడిపోతున్నారా**

**వ్యూహాలపై అభిప్రాయాలు వెల్లుబుచ్చుతున్న రాజకీయ విశ్లేషకులు**



కేసీఆర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఎంతో పోరాటం చేసి రాష్ట్రాన్ని సిద్ధించేలా చేసిన నేతల్లో ముఖ్యుడు అని చెప్పవచ్చు. అలాంటి కేసీఆర్తెలంగాణ రాష్ట్రంలో గత రెండు పర్యాయాలు ఏకధాటిగా అధికారంలోకి వచ్చి తనదైన శైలిలో పాలన చేశారు. ప్రతిపక్షం అనే మాట లేకుండా చేశాడు. అలాంటి కేసీఆర్ స్ట్రాటజీ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మిస్ అయింది అని చెప్పవచ్చు.

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 13 (తీన్మార్ న్యూస్): ఎప్పుడూ అద్భుత వ్యూహాలు రచించే కేసీఆర్ ప్రస్తుతం లోక్ సభ ఎన్నికల సందర్భంలో కూడా వెనుకబడి పోతున్నారు. దీనికి ప్రధాన కారణం వరంగల్ ఎంపీ టికెట్ అని చెప్పవచ్చు. వరంగల్ పార్లమెంటుకు సంబంధించి మొదట బీఆర్ఎస్ అభ్యర్థిగా కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకు కేటాయించారు. కావ్య అనూహ్యంగా కాంగ్రెస్ లో చేరడంతో అక్కడ టికెట్ పై చాలా ఉత్కంఠ కొనసాగింది. అయితే ఉమ్మడి వరంగల్ జిల్లాలో కడియం తర్వాత అంతటి పేరు ఉన్న నేత తాటికొండ రాజయ్య. ఆయన పార్లమెంట్ టికెట్ కోసం



మిగతా 2 లో



## వానాకాలం సీజన్ పంట రుణాల

# ప్రణాళిక ఖరారు

**124 పంటలకు సంబంధించి రుణ పరిమితి పెంపు**

**వరికి రూ.45 వేలు, పత్తికి రూ.21 వేల పరిమితి**

**2023-24 వ్యవసాయ రుణాల లక్ష్యం రూ.2134 కోట్లు**

**2024-25 ఆర్థిక సంవత్సర లక్ష్యం రూ.2137 కోట్లు**

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 13 (తీన్మార్ న్యూస్): వానాకాలం సీజన్ ఆరంభానికి ముందే పంట రుణాల పరిమితి (స్కేల్ ఆఫ్ ఫైనాన్స్) ప్రణాళికను ఖరారు చేశారు. రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీ నిర్ణయం మేరకు 124 పంటలకు సంబంధించి రుణ పరిమితిని పెంచారు. గతేడాదితో పోలిస్తే రాజన్న సిరిసిల్ల జిల్లాలో సాగు చేసే ప్రధాన పంటల్లో కొన్ని పంటలకు మాత్రమే స్వల్పంగా పరిమితి పెరిగింది. జిల్లాలో ప్రధానంగా వరి సాగు ఎక్కువగా

మిగతా 2 లో

## ఉద్యోగుల వయో పరిమితి వార్తలపై స్పష్టతనిచ్చిన సర్కార్

**ప్రభుత్వ స్థాయిలో విడుదలకాని ఏ విధమైన ప్రతిపాదన**

**ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అనడం పూర్తి అవాస్తవం**

**ప్రభుత్వ ఉద్యోగుల అయోమయానికి తెరదింపిన ప్రభుత్వం**

GOVERNMENT OF TELANGANA
తెలంగాణ ప్రభుత్వము • తెలంగాణ సర్కార్

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలనాపరంగా సంచలన నిర్ణయాలు తీసుకుంటుంది. ఇప్పటికే రైతుబంధుకు పరిమితి విధిస్తామని తెలిపిన సంగతి తెలిసిందే. ఉద్యోగ నియామకాల కోసం కూడా

మిగతా 2 లో



## బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే మూసీ నదిలో వేసినట్టే

**కేంద్రమంత్రి, బీజేపీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి**

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 13 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే, అది మూసీ నదిలో వేసినట్టేనని కేంద్రమంత్రి, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం గుడిమల్కాపూర్ నుంచి మెహిదీపట్నం, పద్మనాభనగర్‌లో బైక్‌ర్యాలీ రోడ్‌షోను నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మూడోసారి నరేంద్రమోదీని గెలిపించుకోవాల్సిన అవసరం

మిగతా 2 లో

## హామీలు నెరవేరితే హస్తం పార్టీకే ఓటు వేయండి

**హామీలు నెరవేరని వాళ్లు బీఆర్ఎస్‌కు ఓటు వేయండి**

**ప్రజలకు పిలుపునిచ్చిన సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు**

దౌల్తాబాద్, ఏప్రిల్ 13 (తీన్మార్ న్యూస్): అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేరితే హస్తం పార్టీకే ఓటు వేయాలని, ఆ హామీలు నెరవేరని వాళ్లు బీఆర్ఎస్ కు ఓటు వేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రజలకు పిలుపునిచ్చారు. దౌల్తాబాద్ లో శనివారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో పాల్గొన్న హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఎన్నికలకు ముందు చెప్పిన హామీలు రైతులు రూ.2 లక్షల రుణం తీసుకుంటే కాంగ్రెస్

మిగతా 2 లో





## రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చెయ్యడమే మన లక్ష్యం

**రాష్ట్రంలో మాదిరిగా కేంద్రమునూ ప్రజలు కోరుతున్న మార్పు**

**గత ఎన్నికల్లో బిజెపి చెప్పి మాట తప్పింది**

**ఆసీఫాబాద్ జిల్లా ప్రచారంలో మంత్రి సీతక్క**

ఆసిఫాబాద్, ఏప్రిల్ 13 (తీన్మార్ న్యూస్): కరపత్రాలు పంచుతూ శనివారం ఇంటింటి ప్రచారం చేశారు సీతక్క. వీధుల వెంట తిరుగుతూ ప్రజలతో మమేకమై, వారితో కలిసి వారు చేసే పనులకు సహాయపడ్డారు. అనంతరం మండల పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. పార్లమెంట్ ఎన్నికల్లో అదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అత్రం సుగుణను భారీ మెజార్టీ తో గెలిపించాలని ఇంఛార్జిలు, పార్టీ నాయకులు క్షేత్ర స్థాయిలో గ్రామాల్లో పర్యటించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను సమన్వయ పరుస్తూ పార్టీని బలోపేతం చేయాలని వారికి సూచించారు. రాహుల్ గాంధీ ఏనాడూ

మిగతా 2 లో

## ఐపీఎల్ తరహాలోనే దేశ రాజకీయాలు

**రాజకీయాల్లోనూ ఇండియన్ పొలిటికల్ లీగ్ మ్యాచ్ నడుస్తోంది**

**బీజేపీ టీం 400ల స్థానాలతో హ్యాట్రిక్ కొట్టనుంది**

**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు**



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 13 (తీన్మార్ న్యూస్): క్రికెట్ లో ఐపీఎల్ తరహాలోనే దేశ రాజకీయాల్లోనూ ఇండియన్ పొలిటికల్ లీగ్ మ్యాచ్ నడుస్తోందని, నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని బీజేపీ టీం 400ల స్థానాలతో హ్యాట్రిక్ కొట్టనుందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. లోక్సభ ఎన్నికల్లో ఐ.ఎన్. డి.ఐ.ఎ కూటమిని ఎన్డీఏ టీమ్ చిత్తుగా ఓడిస్తుందని జోస్యం చెప్పారు. కేంద్రంలో మాదిరిగానే రాష్ట్ర రాజకీయాల్లోనూ తెలంగాణ

మిగతా 2 లో

# వరంగల్ ఎంపీ అభ్యర్థి నిర్ణయంలో కేసీఆర్ స్ట్రాటెజీ..?

**మొదటి పేజీ తరువాయి**

ఎన్ని పైరవీలు చేసిన ఆయనను కాదని డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ కు ప్రకటించారు. ఈ ప్రకటన చూసిన రాజకీయ విశ్లేషకులు కేసీఆర్ వ్యూహాలు, స్టాటజీలు మిస్ అవుతున్నారని, ఎంతో పేరు ఉన్నటువంటి రాజయ్యను పక్కనపెట్టి సుధీర్ కు టికెట్ ఇవ్వడం ఆశ్చర్యకరంగా ఉందని అంటున్నారు. అంతేకాకుండా రాజయ్య స్టేషన్ఘన్పూర్ టికెట్ కోసం ఆశించి భంగపడ్డారు. ఆ టికెట్ ను కెసిఆర్ కడియం శ్రీహరికి కేటాయించడంతో ఆయన ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్లోకి వెళ్లిపోయారు. ఈ క్రమంలోనే రాజయ్య మళ్లీ కెసిఆర్ ను కలిసి ఎంపీ టికెట్ అడిగినట్టు తెలుస్తోంది. కానీ ఆయనకు టికెట్ ఇవ్వకుండా సుధీర్ కి ఇవ్వడంతో కడియం కావ్యను ఎదుర్కోవాలి అంటే రాజయ్య అయితేనే బలమైన అభ్యర్థి అని చాలామంది భావించారు. కానీ అనూహ్యంగా మారెపల్లి సుధీర్ కి ఇవ్వడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా వరంగల్ బిజెపి నుంచి ఆరూరి రమేష్ పోటీ చేస్తున్నారు. ఈ విధంగా త్రిముఖ పోరులో గెలుపు ఎవరిది అనేది ముందు ముందు తెలుస్తుంది.

# బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే మూసీ నదిలో వేసినట్టే

**మొదటి పేజీ తరువాయి**

ఉందని ఆయన అన్నారు. అదేవిధంగా బీజేపీ అభ్యర్థి నాన్‌లోకల్ అని, బీజేపీ తన ఉనికి చాటుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తుందన్నారు. గత ఎంపీ ఎన్నికలో రేవంత్‌రెడ్డిని మెజార్టీతో గెలిపించిన ఘనత మాల్కాజ్‌గిరి పారమెంటుకు చెందిన ప్రజలదని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలదన్నారు. అదే స్ఫూర్తితో రానున్న ఎంపీ ఎన్నికల్లో ఎంపీగా నన్ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుడి వల్లే పని చేయాలని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. సమావేశానికి ముందు ఆమె కీసరగుట్టలోని శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చెయ్యడమే మన లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి**

ఆయన పదవికి ఆశపడలేదని అన్నారు. ప్రజలను ప్రేమించడం, ప్రజలందరిని కలిపి ఉంచడమే రాహుల్ గాంధీ లక్ష్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను పక్కా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 10 లక్షల ఆరోగ్య శ్రీ పథకం అమలు చేశామని గుర్తు చేశారు. బీజేపి ప్రభుత్వ హయాంలో రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా బతికే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాలకులుగా ఉన్నవారే ఘర్షణలకు కారణమవుతున్నారని అన్నారు. బీజేపీకి దేశ ప్రయోజనాల కంటే సొంత ప్రయోజనాలే ముఖ్యమని ఆరోపించారు. బీజేపీ పాలనలో దేశం తిరోగమనం బాట పట్టిందన్నారు.

# హామీలు నెరవేరితే హస్తం పార్టీకే ఓటు వేయండి

**మొదటి పేజీ తరువాయి**

అధికారంలోకి వచ్చాక, డిసెంబర్ 9న అన్నదాతల రుణాలు మాఫీ చేస్తామన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యల క్లిప్ ను సభలో ప్రదర్శించారు. నిరుద్యోగులకు రూ.4 భృతి ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు తూచ్ అంటుందని సెటైర్లు వేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగాలని చెప్పామని, వారికి నగదు ఇస్తామని చెప్పలేదన్న వీడియోను సైతం ప్రదర్శించారు. మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటే పార్లమెంట్ లో తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడతారని హరీష్ రావు పేర్కొన్నారు. అక్కాచెల్లెమ్మలకు రూ.2,500 ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. మహాలక్ష్మీ పథకం ద్వారా అర్హులైన వారికి ప్రతినెలా నగదు ఇచ్చి ఆర్థిక సాయం చేస్తామని చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు తూట్లు పొడిచింది. రైతులకు రైతు బంధు నగదు రాలేదు. రైతు కార్మికులకు ఇస్తామన్న ఆర్థిక సాయంపై కాంగ్రెస్ ఏ నిర్ణయం తీసుకోలేదు. కేసీఆర్ పదేళ్లు రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలోకి తీసుకెళ్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఫేకులు, లీకులతో కాలయాపన చేస్తోంది. రైతులు, మహిళలు, దళితులు, వెనుకబడిన వర్గాల వారి కోసం ప్రభుత్వాలు పనిచేయాలి. 14 ఏళ్ల తెలంగాణ ఉద్యమ ప్రస్థానం తెలుసుకోవాలి. 10 ఏళ్ల కేసీఆర్, బీఆర్ఎస్ పాలన గురించి తెలుసుకుని ప్రజలకు వివరించాలి. కాంగ్రెస్ రేవంత్ ప్రభుత్వం ఫేక్ వార్తలతో ప్రజల్ని మభ్యపెడుతోంది. వాటిని తిప్పికొట్టే బాధ్యత యువతపై అధికంగా ఉంది. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ పథకాలలో ఇప్పటికి రూ.1 లక్ష వస్తోంది, వచ్చే నెల నుంచి రూ.1 లక్షతో పాటు తులం బంగారం ఇస్తామన్న రేవంత్ మాటలు ఏమయ్యాయి. కాంగ్రెస్ గెలిచాక బంగారం ధర భారీగా పెరిగింది. తులం బంగారం పక్కనపెడితే బీఆర్ఎస్ ఇచ్చిన రూ.1 లక్ష చెక్కులు కూడా లబ్ధిదారులకు అందడం లేదు. కేసీఆర్ కిట్ సైతం హాస్పిటల్స్ లో ఇవ్వడం లేదు. నాలుగు నెలల్లోనే ఇంత దారుణమైన మార్పు వచ్చింది. కొత్తవి ఇవ్వకపోగా, ఉన్న పథకాలు రద్దయ్యాయి. కాలువలకు నీళ్లు వదలడం లేదు. అక్కా చెల్లెమ్మలకు నగదు ఇవ్వలేదు. యువకులు, విద్యార్థులు బీఆర్ఎస్ చేసిన మేలుతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరిస్తే చాలని హరీష్ రావు సూచించారు.

# ఉద్యోగుల వయో పరిమితి వార్తలపై స్పష్టతనిచ్చిన సర్కార్


**మొదటి పేజీ తరువాయి**

కసరత్తు చేస్తోంది. ఇలా ఉండగా గత కొన్ని రోజులుగా తెలంగాణ వ్యాప్తంగా కొన్ని వార్తలు తెగ వైరల్ అవుతున్నాయి. అది దేని గురించి అంటే ప్రభుత్వ ఉద్యోగుల వయో పరిమితికి సంబంధించి. దీనిపై రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుందంటూ జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలో తాజాగా ప్రభుత్వం దీనిపై కీలక ప్రకటన చేసింది. ఈ అంశంపై స్పష్టతనిచ్చింది. ఆ వివరాలు తెలంగాణలో గత కొన్ని రోజులుగా ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణకు సంబంధించి కొన్ని వార్తలు వైరల్ అవుతున్నాయి. ఉద్యోగులకు 33 ఏళ్ల సర్వీస్ లేదా 61 సంవత్సరాల వయో పరిమితిలో ఏది ముందైతే అది తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. మీడియా, సోషల్ మీడియాల్లో వార్తలు వచ్చాయి. దాంతో ప్రభుత్వ ఉద్యోగులు అయోమయానికి గురవుతున్నారు. అంతేకాక ఈ అంశంపై ప్రభుత్వ స్థాయిలో ఏ విధమైన ప్రతిపాదన కానీ ఫైల్ నిర్వహణ రాలేదని తెలిపారు. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అనడం పూర్తిగా అవాస్తవం అన్నారు. ఈ విధమైన ఊహాజనిత వార్తలు రాయడం, దీనిని సామాజిక మాధ్యమాల్లో ప్రసారం చేయడం సరైంది కాదని పేర్కొన్నారు. ఇలాంటి అవాస్తవ వార్తలు ప్రచురించే, ప్రచారం చేసే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకునే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని ఘాటుగా హెచ్చరించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 2021లో ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 58 నుంచి 61 ఏళ్లకు పెంచింది. ప్రస్తుతం ఆ వయో పరిమితి గడువు ముగియడంతో పదవీ విరమణలు కొనసాగుతున్నాయి. మార్చి 31 నుంచి రాష్ట్రంలో భారీగా పదవీ విరమణలు మొదలయ్యాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల రిటైర్మెంట్ వయో పరిమితిని పెంచదని భావిస్తున్నారు. దీని వల్ల నిరుద్యోగులకు నష్టం చేకూరే అవకాశం ఉన్నందున రేవంత్ సర్కార్ అలాంటి చర్యలు తీసుకోదని అంటున్నారు.

# ఏప్రిల్ 25వ వరకు మండే ఎండలు ఉండవు

## ఏప్రిల్ 15 వరకు ఈదురు గాలులతో కూడిన తేలికపాటి వర్షాలు

### చల్లని వార్త ప్రకటించిన వాతావరణ శాఖ



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణకు గుడ్ న్యూస్ చెప్పింది వాతావరణ శాఖ. రాబోయే 10 రోజులు అంటే ఏప్రిల్ 25వ తేదీ వరకు మండే ఎండలు ఉండవని నిప్పులు కక్కే ఎండలు ఉండవని సాధారణ ఉష్ణోగ్రతలు మాత్రమే ఉంటాయని స్పష్టం చేసింది. ఏప్రిల్ నెలలోనే మండిపోయే ఎండలను చూసిన తెలంగాణ జనం నాలుగు రోజులుగా అక్కడక్కడ పడుతున్న చిరుజల్లులతో సేదతీరుతున్నారు. ఇదే వాతావరణం మరో పది రోజులు కొనసాగనున్నట్లు స్పష్టం చేసింది వాతావరణ శాఖ. తెలంగాణ వ్యాప్తంగా ఏప్రిల్ 25 వరకు వేడిగాలులు ఉండవని అంచనా వేసింది భారత వాతావరణ శాఖ. ఏప్రిల్ 15 వరకు తెలంగాణలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. వాతావరణ పరిస్థితుల కారణంగా ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 మధ్య రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. రాజస్థాన్ పై నైరుతి రుతుపవనాలు తుఫాన్ గా మరి కోస్తా కర్ణాటక వరకు విస్తరించి ఉన్నాయని ఈ క్రమంలోనే రాబోయే ఐదు రోజుల్లో హైదరాబాద్‌లో సాధారణం కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది.

# కవిత అరెస్ట్ పై స్పందించని కేసీఆర్

## కవిత ప్రస్తావన రాజకీయాల్లో నెగెటివ్ అవుతుందనేనా..?

## కాంగ్రెస్, బీజేపీ లపై విమర్శలతో బీఆర్ఎస్ బిజీ బిజీ




తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మొదటి మరియు మాజీ సీఎం కేసీఆర్ యొక్క కూతురు బీఆర్ఎస్ పార్టీలో కీలక నేత ఎమ్మెల్సీ కవితను మార్చి 15వ తేదీన హైదరాబాద్ లో ఈడీ అరెస్టు చేసినప్పుడు హడావుడి చేసిన నేతలంతా క్రమంగా సైలెంట్ అవుతున్నారు. ఆమె వెంటనడిచిన లీడర్లు వాళ్ల పనుల్లో ఎవరి పనుల్లో వాళ్ళు నిమగ్నమయ్యారు. అరెస్టు అక్రమం ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్టు చేస్తారంటూ ఈడీ ఆఫీసర్లతో వాగ్వాదానికి దిగిన కేటీఆర్ అరెస్టు సమయంలో పరుగుపరుగున వచ్చిన హరీశ్ రావు అంతా ప్రస్తుతం కవిత విషయమే మాట్లాడటం లేదు. అరెస్టు అక్రమమని చెప్పినోళ్ల ఫోకసంతా ఇప్పుడు పార్లమెంటు ఎన్నికలపై పడింది. లిక్కర్ స్కాం కేసును ప్రస్తావిస్తే నెగెటివ్ అవుతుందనే మాట్లాడటం లేదా.. అన్న చర్చ గులాబీ పార్టీలో అంతర్లీనంగా సాగుతోంది. దాదాపు అన్ని సెగ్మెంట్లకు బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించింది. కరీంనగర్ లో నిర్వహించిన సభకు సాక్షాత్తూ మాజీ సీఎం, గులాబీ బాస్ కేసీఆరే హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల దాడి చేశారు. తిట్ల పురాణం అందుకున్నారు. కానీ బిడ్డ విషయాన్ని ఎక్కడా ప్రస్తావించలేదు. ఈడీ కస్టడీలో ఉన్నప్పుడు ఢిల్లీ వెళ్లిన మాజీ మంత్రి స్వయానా ఆమె మేన బావ హరీశ్ రావు, సోదరుడు కేటీఆర్ అక్కడే రెండు రోజులుండి పరిస్థితిని సమీక్షించారు. ఆ తర్వాత హైదరాబాద్ వచ్చారు. మధ్యలో ఓ సారి కవిత తల్లి శోభమ్మతో కలిసి ఢిల్లీ వెళ్లిన కేటీఆర్ కవితను పరామర్శించారు. తర్వాత మళ్లీ వెళ్లకపోవడం గమనార్హం. ఇక్కడే పార్టీ కార్యక్రమాల్లో కేటీఆర్, హరీశ్ రావు బిజీ అయిపోయారు. కవిత పేరును ప్రస్తావిస్తే లోక్ సభ ఎన్నికల్లో నెగెటివ్ అవుతుందని కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు భయపడుతున్నారా.. అనే చర్చ మొదలైంది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కవితే సూత్రధారి అంటూ సీబీఐ నిన్న కస్టడీ అప్లికేషన్లో ప్రస్తావించింది. సీబీఐ వాదనలతో ఏకీభవించిన కోర్టు మూడు రోజుల కస్టడీకి ఇచ్చింది. దీంతో బీఆర్ఎస్ అగ్రనాయకులు అయోమయంలో పడిపోయారు. దీనిపై ఎలాంటి కామెంట్ చేయకపోవడం గమనార్హం. ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసి దాదాపు నెల రోజులు కావస్తున్నా.. తన కూతురు కవితను పరామర్శించేందుకు మాజీ సీఎం కేసీఆర్ ఢిల్లీ వెళ్లలేదు. అనారోగ్య సమస్యతో బాధపడుతున్న ఆయన కృష్ణా జలాలపై నల్లగొండ సభలో నిర్వహించిన సభకు వెళ్లారు. కరీంనగర్ లో వినోద్ కుమార్ కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల మీటింగులకు హాజరయ్యారు. పొలంబాట కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి కరీంనగర్, సూర్యాపేట జిల్లాల్లో పర్యటించారు తప్ప హస్తిన వెళ్లే ప్రయత్నం చేయకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయాన్ని మీడియా వద్దగానీ, అటు బహిరంగ సభల్లో కానీ ప్రస్తావించడం లేదు. ఎంతసేపు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల దాడికే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారనే చర్చ జరుగుతోంది.

# వానాకాలం సీజన్ పంట రుణాల ప్రణాళిక ఖరారు

**మొదటి పేజీ తరువాయి**

ఉంటుంది. ఈసారి వరి, కంది, మొక్కజొన్న, మినుములు, పెసర, శెనగ, జొన్న తదితర పంటలకు రుణ పరిమితి పెంచలేదు. పత్తి సాగుకు వెయ్యి రూపాయలు మాత్రమే పెంచారు. గతేడాది రూ.45 వేల వరకు ఉండగా ఈ సారి రూ.46 వేలకు పెరిగింది. పాడి రైతులకు డెయిరీ పెట్టుకోవడానికి ఒక గేదె కొనుగోలుకు రూ.33 వేలను ఇవ్వాలని సూచించారు. గొర్రెలు, మేకలు కొనుగోలుకు సంబంధించి రూ.24 వేలు, ఒక్కో కోడిపిల్లకు రూ.190 చొప్పున ఇవ్వాలని నిర్ణయించారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకర్లు రుణ లక్ష్యాలను అధిగమించే ప్రయత్నం చేస్తున్న రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో క్రెడిట్ ప్లాన్‌కు సంబంధించి 2023-2024 ఆర్థిక సంవత్సరానికి లక్ష్యంగా రూ.2981.68 కోట్లు ఉన్నా డిసెంబరు వరకు రూ.2224 కోట్లు అందించారు. ఇందులో వ్యవసాయానికి సంబంధించి రూ.2134.2 కోట్లు లక్ష్యంగా ఉండగా రూ.606.56 కోట్లు ఇచ్చారు. ఇందులో షార్ట్ టర్మ్‌లోన్‌లు రూ.686.65 కోట్లు, టర్మ్‌లోన్‌లు రూ.513.66 కోట్లు ఇచ్చారు. ఈ సంవత్సరం క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ .3203.60 కోట్లు కాగా వ్యవసాయ రుణాలకు సంబంధించి రూ.2137.42 కోట్లు పెట్టుకున్నారు.

**వడ్డీ వ్యాపారుల వైపే పరుగులు**

స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌లో రుణ పరిమితి ఖరారు చేస్తున్నా రైతులు బ్యాంక్‌ల ద్వారా పూర్తి స్థాయిలో రుణాలు అందుకోలేక పోతున్నారనే విమర్శలు ఉన్నాయి. దీంతో రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించక తప్పడం లేదు. వ్యవసాయం కోసం రైతులకు జిల్లాలో అనుకూల పరిస్థితులు ఉన్నా ప్రైవేటు వ్యక్తుల ద్వారా రుణాలు పొందక తప్పడం లేదు. బ్యాంకుల్లో ప్రధానంగా ప్రభుత్వం రుణమాఫీ ఆశలు చూపుతుండడంతో పాతవి చెల్లించి కొత్తరుణాలు తీసుకుంటే మాఫీ కావనే అనుమానంతో బ్యాంక్‌ల్లో అప్పులు కొనసాగిస్తున్నారు. దీంతో రుణాల లక్ష్యం కూడా నేరవేరడం లేదని తెలుస్తోంది.

**జిల్లాలో 2.40 లక్షల ఎకరాల్లో సాగు**

జిల్లాలో వానాకాలం సీజన్‌లో 2.40 లక్షల ఎకరాలు, యాసంగిలో 1.76 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేశారు. ఇందులో వానాకాలం సీజన్‌లో వరి 1.60 లక్షల ఎకరాలు, పత్తి 74 వేల ఎకరాల వరకు సాగు చేస్తున్నారు. యాసంగిలో వరి 1.73 లక్షల ఎకరాల్లో రైతులు సాగు చేస్తున్నారు. ప్రస్తుతం యాసంగి సీజన్‌లో కొనుగోళ్లు కూడా ప్రారంభమయ్యాయి. మరోవైపు ప్రణాళిక ఖరారు కావడంతో రైతులు రుణాలు పొందడానికి సిద్ధం అవుతున్నారు.


# ధాన్యం కొనుగోళ్లపై సివిల్ సప్లై కమిషనర్ కీలక ప్రకటన

## రైతులు తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు

హైదరాబాద్, ఏప్రిల్ 13 (తీన్మార్ న్యూస్): రైతుల బాగుకోసం ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేస్తూనే ఉందని సివిల్ సప్లై కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ రైతులు తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని కోరారు. గతనెల 25వ తేది నుంచి ధాన్యం కొనుగోలు ప్రారంభించామని 7149 కేంద్రాల్లో కలిపి 1.87 ఎల్ఎంటీ ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ఇప్పటి వరకు అత్యధికంగా నిజామాబాద్‌లో 1లక్ష ఎల్ఎంటీ, కామారెడ్డిలో 11వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో కావాల్సిన యంత్రాలు సిద్ధం చేశామన్నారు. 2350 నుంచి 2900 వరకు ధాన్యం కొనుగోలు క్వింటాలుకు ధర పెట్టి కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. ఎమ్ఎస్‌పీ కంటే ఎక్కువ ధరకు ధాన్యం కొనుగోలు రాష్ట్రంలో జరుగుతుందని తెలిపారు. త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఫీల్డ్ విసిట్ చేయబోతున్నామన్నారు. ధాన్యం ఎండపెట్టకుండా పొలం నుంచి బ్యాగ్‌లోకి ఆర్వెస్టర్ ద్వారా కోపిస్తే కొంత రైతులు నష్టపోతున్నారన్నారు. జూన్ 30 వరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యం పూర్తిగా ఎండిన తర్వాత అమ్మితే ఎంఎస్‌పీ రేటు వస్తుందని.. రైతులు అర్థం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 56 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి బయట నుంచి రాష్ట్రానికి రాకుండా నిబంధనలు ఉన్నాయన్నారు. ఐరేసేస్ స్కాన్ వల్ల రైతులకు ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు తరువాత రెండు రోజుల్లోనే రైతులకు డబ్బులు అందిస్తున్నామన్నారు. రైస్ మిల్లర్ల బకాయిలు మొదలు పెట్టామని కొందరు మిల్లర్లు వసూళ్లకు భయపడి ఇతర దేశాలకు పారిపోయారన్నారు. మూడు నెలల్లో 6 వేల కోట్ల లోన్స్ తగ్గించామన్నారు. నిబంధనలు పాటించని మిల్లర్లపై కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మిల్లర్లు బియ్యాన్ని బయట రాష్ట్రానికి వెళ్లకుండా చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేశామన్నారు. మిల్లర్ల విషయంలోనే కాదు అధికారుల నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని అన్నారు. నాలుగు ఏళ్లుగా పెండింగ్‌లో రవాణా బకాయిలు రూ.900 కోట్లు క్లియర్ చేశామన్నారు. రెవెన్యూ రికవరీ యాక్ట్ ద్వారా తప్పించుకుని తిరిగే వారిని వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటి వరకు రైతులకు రూ.400 కోట్ల వరకు డబ్బులు ఇవ్వడం జరిగిందన్నారు. గత ఐదేళ్లుగా కేంద్రం, రాష్ట్రం, ఎఫ్‌సీఐ నుంచి రావాల్సిన బకాయిలు ఫస్ట్ సిట్టింగ్‌లోనే వందల కోట్ల రూపాయలు వచ్చాయన్నారు. మార్కెట్ యార్డులలో సమస్యలు లేకుండా చర్యలు చేపట్టామన్నారు. జనగాంలో జరిగిన సమస్యపై చర్యలు చేపట్టామని భవిషత్‌లో సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని టార్గెట్ పెట్టుకుని ముందుకు వెళ్తున్నామని చెప్పారు. గతసారి కంటే 5 లక్షల ఎకరాలు పంట తగ్గిందని తెలిపారు. 60 పాడి, 40 రైస్ వస్తుందని డీఎస్ చౌహాన్ పేర్కొన్నారు.

# టెట్ అభ్యర్థులకు మరో అప్డేట్

## దరఖాస్తుల సవరణ మొబైల్ఫోన్లోనూ ఎడిట్ చేసుకొనే అవకాశం




హైదరాబాద్, ఏప్రిల్ 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టీఎస్ టెట్-2024 దరఖాస్తుల సవరణ ప్రక్రియ ఏప్రిల్ 11న ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే మొబైల్ఫోన్లోనూ ఎడిట్ చేసుకొనేందుకు విద్యాశాఖ అవకాశం కల్పించింది. ఇప్పటివరకు కేవలం కంప్యూటర్లు, డెస్క్టాప్లపైనే దరఖాస్తుల సవరణకు వీలుండేది. కాని మొబైల్ఫోన్ ద్వారానూ అప్లికేషన్ ఎడిట్ చేసుకునేందుకు విద్యాశాఖ ఏర్పాటు చేసింది. అభ్యర్థులు ఏప్రిల్ 20 వరకు దరఖాస్తు వివరాల్లో తప్పులుంటే మార్చుకోవచ్చు. కాగా తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష 2024 దరఖాస్తు గడువును ప్రభుత్వం పొడిగించిన సంగతి తెలిసిందే. ముందుగా ప్రకటించిన షెడ్యూలు ప్రకారం ఏప్రిల్ 10తో గడువు ముగియాల్సి ఉండగా.. ఏప్రిల్ 20 వరకు దరఖాస్తుకు అవకాశం కల్పించింది. ఏప్రిల్ 9 సాయంత్రం నాటికి కేవలం టెట్కు 1,93,135 లక్షల దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ఇందులో పేపర్-1కు 72,771 మంది, పేపర్-2కు 1,20,364 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. గతంతో పోల్చితే దరఖాస్తులు భారీగా తగ్గడంతో ప్రభుత్వం గడువు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా దరఖాస్తుల్లో ఏమైనా తప్పులుంటే సరిచేసుకునేందుకు ఏప్రిల్ 11 నుంచి 20 వరకు అభ్యర్థులకు అవకాశం కల్పించింది.

# ఐపీఎల్ తరహాలోనే దేశ రాజకీయాలు

**మొదటి పేజీ తరువాయి**

పొలిటికల్ లీగ్ ఆట మొదలైందన్నారు. కిషన్ రెడ్డి నాయకత్వంలో 17 మంది సభ్యుల టీం కాంగ్రెస్, బీఆర్ఎస్ గుంట నక్కల్ని ఓడించడం తథ్యమన్నారు.

చీకటి ఒప్పందాలతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటై శనివారం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో బూత్ విజయ సంకల్ప్ అభియాన్ సమావేశం జరిగింది. చీకటి ఒప్పందాలతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటైనయ్ అయినా 2 పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించి టీపీఎల్ కప్ ను గెలిచి, ప్రధాని మోదీకి గిఫ్ట్ ఇవ్వబోతున్నామని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. అతి తక్కువ వ్యవధిలో కాంగ్రెస్ అత్యంత ప్రజావ్యతిరేకత ఎదుర్కొన్న ఏకైక పార్టీగా నిలిచిందన్నారు. రైతులంతా కొనుగోలు కేంద్రాల వద్ద వడ్ల రాశులు పోసినా కొనడం లేదని, తాలు, తరుగు పేరుతో దోచుకునేందుకు దళారులు సిద్ధమైనా సర్కార్ పట్టించుకోవడం లేదన్నారు. వంద రోజుల్లో 6 గ్యారంటీల అమలు అని తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు.

**తెలంగాణ ప్రీమియర్ లీగ్ (టీపీఎల్) గేమ్**

దేశమంతా క్రికెట్ లో ఐపీఎల్ జోష్ నడుస్తోంది. రాజకీయాల్లోనూ ఇండియా పొలిటికల్ లీగ్ (ఐపీఎల్) మ్యాచ్ నడుస్తోంది. నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో బరిలోకి దిగిన ఎన్డీఏ టీమ్ ఐ.ఎన్. డి.ఐ.ఎ కూటమి టీమ్ ను చిత్తుగా ఓడించి 400 పాయింట్లతో కప్ గెలవబోతోంది. ఇక్కడ తెలంగాణ ప్రీమియర్ లీగ్ (టీపీఎల్) గేమ్ మొదలైంది. ఇందులో కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో కిషన్ రెడ్డి టీంలో బండి సంజయ్, డీకే అరుణ, ధర్మపురి అరవింద్, ఈటల రాజేందర్, రఘునందన్ రావు, మాధవీలత, గోమాస శ్రీనివాస్, కొండా వెంకటేశ్వర్ రెడ్డి, బీవీ పాటిల్, సైదిరెడ్డి, వినోద్ రావు, బూర నర్సయ్యగౌడ్, నగేశ్, భరత్ సహా 17 మంది సభ్యులం ఉన్నాం. కాంగ్రెస్ కు ఇంకా ఆటగాళ్లే దొరకడం లేదు. బీఆర్ఎస్ కు టీమ్ సభ్యులున్నా నిరాశలో ఉన్నారు.

**6 గ్యారంటీలు అమలు చేశారా?**

వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ నేతలు మోసం చేశారు. రైతులు అరిగోస పడుతున్నరు. పంట నష్టం రాకపోగా ఇప్పుడు వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రాశులు పోసినా కొనే నాథుడు లేడు. దళారులు దోచుకుంటున్నా సర్కార్ పట్టించుకోవడం లేదు వడ్లకు కనీస మద్దతు ధరతోపాటు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ మోసం చేసింది. రూ.3 లక్షల వడ్డీలేని రుణం ఇస్తామని దగా చేసింది. రూ.2 లక్షల రుణమాఫీ చేయకపోవడంతో రైతులను బ్యాంకర్లు డిఫాల్టర్లుగా ప్రకటించాయి. మహిళలకు మహాలక్ష్మీ పథకంతో రూ.2,500లు ఇస్తామని చెప్పిన హామీ నెరవేర్చలేదు. వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ అని నమ్మించి మోసం చేశారు. అర్హులైన పేదలకు జాగాతోపాటు రూ.5 లక్షల నగదు సాయం చేస్తామన్నారు. విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు ఇవ్వలేదు. రైతులకు ఎకరాకు రూ.15 వేల భరోసా అందడం లేదు.కరీంనగర్ పార్లమెంట్ కోసం రూ.12 వేల కోట్లకుపైగా తీసుకొచ్చి ప్రధానితో జాతీయ రహదారుల విస్తరణ పనులు ప్రారంభించాం. తమ వల్లే అని బీఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. కరీంనగర్ ఆర్వోబీ నిర్మాణానికి నాటి %దీ=రా% ప్రభుత్వం నిధులియ్యకుంటే సేత బంధన్ స్కీం ద్వారా కేంద్రం నుంచి మొత్తం నిధులు తీసుకొచ్చాను. సిగ్గు లేకుండా బీఆర్ఎస్ నేతలు కొబ్బరికాయ కొట్టారు. స్మార్ట్ సిటీ నిధులను కేంద్రం నుంచి తీసుకొచ్చిన ఘనత బీజేపీదే. కరీంనగర్ లో చేసిన అభివృద్ధిపై బుక్ లెట్ ముద్రించి ఇంటింటికీ పంపిస్తే మంత్రి పొన్నం ప్రభాకర్ శ్వేతపత్రం కావాలంటున్నారు. బీఆర్ఎస్ పై మేం పోరాడితే కాంగ్రెస్ ఫలాలు అనుభవిస్తోందని బీజేపీ ఎంపీ బండి సంజయ్ ఆరోపించారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## మండుటెండల మరణాలను ఆపలేమా?

దక్షిణాసియాలోని దేశాల్లో భారతదేశం మండు టెండల మరణాల్లో అగ్రస్థానంలో ఉందని వచ్చిన ఒక అంతర్జాతీయ అధ్యయనం ఆందోళన కలిగిస్తోంది. 2019లో 33 వేలమంది కేవలం తీవ్రాతితీవ్రమైన ఎండల కారణంగానే చనిపోయారని చైనా నుంచి వెలువడిన ఆ నివేదిక తెలియజేసింది. ఉష్ణోగ్రతల్లో వస్తున్న అసాధారణ మార్పుల వల్ల ఎండలు మనిషి భరించలేని స్థితికి చేరడం చావులకు దారి తీస్తున్నదని ఆ నివేదిక విశ్లేషించింది. చైనాలోని జింగియా ఆస్పత్రికి చెందిన క్వాన్ చెంగ్ నేతృత్వంలో ఎండలపై ప్రపంచంలో మూడు దశాబ్దాల్లో నమోదైన ఉష్ణోగ్రతలు, చావులపై నిర్వహించిన పరిశోధనల్లో సంచలన విషయాలు వెల్లడయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా పేరున్న వైద్య పత్రికల్లో ఒకటైన న్యూరాలజీ జర్నల్‌లో పరిశోధన ఫలితాలు ప్రచురించారు. ఇవి ఒక భారత్‌నే కాకుండా ప్రపంచాన్ని కూడా మేల్కొలిపాయి. జబ్బులతో కాకుండా చివరకు వాతావరణంలో వచ్చే మార్పులతో సంభవించే మరణాలను నియంత్రించే ఆధునిక వైద్య విధానాలను పరిశోధకులు కనుగొని మానవాళికి అందించాలని ఆ నివేదిక సూచించింది. భారతదేశంలో 2019లో 33 వేల మంది అసాధారణ ఎండలతో చనిపోతే, ఇందులో 18 వేల మంది (55 శాతం) సాధారణం కంటే అత్యధికంగా ఎండ వేడి కారణంగా మరణించారని, మరో 15 వేల మంది (45 శాతం) ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువకు పడిపోవడం మూలంగా చనిపోయారని నివేదిక వివరాలు వెల్లడించాయి. ఎండ వేడి చావులకు ఎక్కువగా పురుషులు బాధితులవుతున్నారని నివేదిక పేర్కొనడం గమనార్హం.

ప్రపంచంలోని 204 దేశాలు, ప్రాంతాల్లో పరిశోధనను నిర్వహించారు. దక్షిణాసియాలో భారత్‌పై ప్రభావం ఎక్కువగా ఉండగా, అత్యధికంగా మధ్య ఆసియాలో ఎండ మంటలకు జనం పిట్టల్లా రాలిపోతున్నారని పరిశోధన వివరాల్లో వెల్లడైంది. లక్షమంది పురుష జనాభాలో 7.7 శాతం ఎండలకు బాధితులవుతుండగా, మహిళలకు లక్ష జనాభాకు 5.9 శాతంగా ఉన్నది. అదే మధ్య ఆసియాలో లక్ష జనాభాకు 18 శాతం ప్రజలు ఎండలకు మాడిపోతున్నారని నివేదిక పేర్కొన్నది. నివేదికలోని అంశాలు భూతాపాన్ని అరికట్టడం కూడా పాలకుల ఎజెండాలో అగ్ర భాగానికి చేర్చాల్సిన అనివార్య పరిస్థితిని తెలియజేస్తున్నది. ఇప్పటివరకు వాతావరణ మార్పుల్లో అసమతుల్యతను పాలకులు తీవ్రమైన అంశంగా గుర్తించడం లేదు. ప్రపంచమంతటా భూగోళం ప్రతి ఏటా ఒళ్ళు గగుర్పొడిచేలా వేడవుతున్నా దానిని నియంత్రించే విధానాలు రూపు దాల్చడం లేదు. ఈ ఎండ మంటలు కూడా ఒక్కో దేశంలో ఒక్కో నెలలో ఒక్కో రూపంలో ఉంటున్నాయి. వాతావరణ సమతుల్యతకు సంబంధించి ఏ దేశానికాదేశం అక్కడి పరిస్థితులకు అనుగుణంగా విధానాలు యుద్ధ ప్రాతిపదికన రూపొందిస్తే తప్ప ఎండ మంటల మరణాలు ఆగవు. భారతదేశంలో ఏప్రిల్, మే, జూన్ 10 దాకా ఎండలు మండుతాయి. కాని ఈ మధ్య కాలంలో ఈ ఎండలు ఫిబ్రవరి నుంచే మండుతున్నాయి. ఏప్రిల్ నెలలో ఇప్పటికే 45 డిగ్రీల ఫ్యారెన్ హీట్‌ను దాటడంతో జనం అల్లాడిపోతున్నారు. మే నెలలో 50 డిగ్రీలకు ఎండలు పెరుగుతాయనే వాతావరణ శాఖ అంచనాలు వింటేనే బెంబేలెత్తే పరిస్థితి కనిపిస్తున్నది. మే నెల ఎండల గండాన్ని ఎలా తప్పించుకోవాలని అంతా శీతల ప్రదేశాలకు వెళ్ళిపోయే పరిస్థితి కనిపిస్తున్నది. వాతావరణ అసమతుల్యత అసాధారణ స్థాయికి చేరడానికి మనుషుల చర్యలే తప్ప మరో కారణం కాదు. దేశమంతటా పచ్చదనాన్ని పెంచడానికి బదులు స్వార్థ ప్రయోజనాల కోసం తుంచుతున్నారు. పల్లెల్లోని గల్లీల నుంచి ఢిల్లీ దాకా పచ్చదనం శాతం రోజురోజుకూ తగ్గడమే తప్ప పెరిగిన దాఖలాలు లేవు.

దీనికితోడు వాయు కాలుష్యం అగ్నికి ఆజ్యంలా తోడై మనుషుల ఆయుః ప్రమాణాలను తెగ్గోస్తున్నది. ఎండల్లో పని కోసం వెళ్ళిన వారు వడగాడ్పుల దెబ్బకు ఎక్కడ పడిపోతారో తెలియని పరిస్థితి నెలకొన్నది. దేశమంతటా గ్రీనరీ శాతం పెరిగితే తప్ప వాతావరణంలో అసాధారణ మార్పులను ఆపలేని దయనీయ పరిస్థితి కనిపిస్తున్నది. పట్టణీకరణ, ఆకాశ హర్మ్యాలను అభివృద్ధికి సూచికలుగా పాలకులు చూపిస్తున్నారు. కాని అక్కడ ఎంత శాతం గ్రీనరీ ఉంది అనేది చెప్పడం లేదు. అసలు గ్రీనరీ ఛాయల్లేని పట్టణాలు, గ్రామాలు ఎన్నో ఉన్నాయి. నిర్మాణాలకు నిర్దేశిత శాతం గ్రీనరీ ఉంటే తప్ప అనుమతులు ఇవ్వమనే విధానాలు పట్టణ ప్రణాళికల్లో చోటు చేసుకోకుంటే మండు టెండల మంటలు ప్రమాద ఘంటికలను మోగిస్తూనే ఉంటాయి. ప్రపంచంలో ఎండ వేడిమితో మూడు దశాబ్దాల్లో 5 లక్షల 20 వేల మంది చనిపోవడమో, రోగగ్రస్థులు కావడమో జరిగిందన్న నివేదికను చదివిన తర్వాతనైనా పాలకుల్లో మార్పు రావాలని ఆశిద్దాం.

# వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ డీకే అరుణ

- నల్లధనం వెలికితీత ప్రతి ఒక్కరికి 15 లక్షలు బీజేపీ అబద్ధాలు
- 2022 నాటికి దేశంలో నిరుపేదలందరికీ ఇండ్లు శూన్యం
- వరుస పెట్టి బిజెపి నాయకులు రాజీనామాలు బిజెపి గ్రాఫ్ పడిపాయ్
- పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం
- దేవుని అడ్డం పెట్టుకొని నీచ రాజకీయాలకు బీజేపీ
- డీకే అరుణకు ఎమ్మెల్యేగా మంత్రిగా రాజకీయ భిక్ష పెట్టిన కాంగ్రెస్
- సొంత బీజేపీ పార్టీకి వెన్నుపోటు పొడిచిన రాజకీయాలు డీకే అరుణవి
- ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు
- కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలుపు ఖాయం
- భారతదేశంలో ఇందిరమ్మ రాజ్యం
- పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి
- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి





దేవరకద్ర ప్రతినిధి, ఏప్రిల్ 13(తీన్మార్ న్యూస్): సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, రైతుల ఆదాయం రెట్టింపు,నల్లధనం వెలికితీత,ప్రతి ఒక్కరి అకౌంట్లో 15 లక్షలు, 2022 నాటికి దేశంలో నిరుపేదలందరికీ ఇండ్లు ఇస్తామన్న బీజేపీ హామీల సంగతేందని డీకే అరుణను ప్రశ్నించిన మహబూబ్నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఆరోపణలు చేశారు. మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని చిన్న చింతకుంట మండల కేంద్రంలో నిర్వహించిన చిన్న చింతకుంట, దేవరకద్ర, కౌకుంట్ల మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకుల,కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై పార్లమెంట్ ఎన్నికలపై కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసిన మహబూబ్నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి ని విమర్శిస్తే కార్యకర్తలు తిరగబడతారంటూ డీకే అరుణ ను హెచ్చరించారు. కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు చిన్న చింతకుంట మండలం పెద్ద వడ్డేమాన్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమన్నారు. రోజురోజుకు బిజెపి గ్రాఫ్ పడిపోతుండడంతో, వరుస పెట్టి బిజెపి నాయకులు రాజీనామాలు చేస్తూ ఉండడంతో, సర్వేలలో బిజెపి ఓటమి తేలడంతో డీకే అరుణ స్థాయికి మించి రేవంత్ రెడ్డి పై విమర్శలు చేస్తుందని అన్నారు. గత పదేళ్ళలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, దేవుని అడ్డం పెట్టుకొని నీచ రాజకీయాలకు బీజేపీ పాల్పడుతుందని, బిజెపి నీచ రాజకీయాలను తిప్పి కొట్టాలన్నారు. గత పదేళ్ల కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి విద్యార్థులకు, నిరుద్యోగులకు, రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మళ్లీ ఏం మొహం పెట్టుకుని బిజెపి ఓట్లు అడుగుతుందని ప్రశ్నించారు. ముఖ్యంగా డీకే అరుణ రామరాజ్యం కోసం బిజెపికి



ఓటెయ్యాలి అంటున్నారు. గత పదేళ్లు కేంద్రంలో ఉన్నది రామరాజ్యం కాదా లేక రాక్షస రాజ్యమా అంటూ జియంఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో ఉండి 10 ఏళ్ళు అధికారం అనుభవించి, ఏం మొహం పెట్టుకుని డీకే అరుణ బిజెపి తరఫున ఓట్లు అడుగుతోందని తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా రాజకీయ భిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీని డీకే అరుణ విమర్శించడం అంటే తిన్నింటి వాసాలు లెక్కబెట్టడం లాంటిదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి హామీలు అమలుపరచాలన్న సంకల్పంతో చిత్తశుద్ధితో పని చేస్తుందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నబిన్నం చేసిన, కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారంటీలు (ఉచిత బస్, 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ బీమా) అమలు చేసిందని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్ హామీలను నెరవేర్చిందని ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా మహబూబ్ నగర్ జిల్లాలో ఈ పథకాలు అమలుకు నోచుకోలేదని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని త్వరలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ శ్రేణులు అసెంబ్లీలో ఎన్నికల్లో ఆదరించినట్లే పార్లమెంట్ ఎలక్షన్ లో కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరించి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఎమ్మెల్యే జియంఆర్ కోరారు. అనంతరం ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో మక్తల్ అసెంబ్లీ స్థానంలో సొంత పార్టీ బీజేపీ అభ్యర్థికి వెన్నుపోటు పొడిచి తన తమ్ముడు బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి గెలుపునకు డీకే అరుణ మద్దతు ఇచ్చారని, గద్వాలలో బీజేపీ పార్టీ అభ్యర్థి వాల్మీకి బోయ సామాజిక వర్గానికి చెందిన శివారెడ్డి కి వెన్నుపోటు పొడిచి తన అల్లుడు బిఆర్ఎస్ అభ్యర్థి కృష్ణ మోహన్ రెడ్డికి డీకే అరుణ మద్దతు ఇచ్చారని అన్నారు. విలువలు లేని వ్యక్తి డీకే అరుణ అంటూ అరుణపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ ఎన్నికల్లో డీకే అరుణకు గుణపాఠం చెప్పి ఎన్నికలు అంటే భయపడేలా డీకే అరుణకు తీర్పు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళుతున్న పలువురు కార్యకర్తలను నాయకులు సన్మానించారు.

# రాజ్యాంగం కల్పించిన హక్కులు సద్వినియోగం చేసుకోవాలి

- ఉత్తమ పౌరులుగా ఎదగాలి
- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ప్రదీప్
- అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.చందన

రామన్నపేట, ఏప్రిల్ 13(తీన్మార్ న్యూస్): డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం లోని హక్కులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ప్రదీప్ కోరారు. శనివారం మండల పరిధిలోని జనంపల్లి లోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల/కళాశాల లో జరిగిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మొదట డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు





వేసి నివాళులర్పించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం రాక ముందు బాలికలకు చదవుకునే అవకాశం లేదని, స్వాతంత్రానంతరం భారత రాజ్యాంగం లో కల్పించిన ప్రాథమిక హక్కుల ప్రకారం ప్రతి భారతీయుడు చదువుకునే అవకాశం కల్పించారని ఆయన తెలిపారు. ముఖ్యంగా బాలికలకు ఉచిత విద్య అందించాలని నిర్ణయించారని దానిని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాలికలు చదువు తప్ప మరే ఆలోచన లేకుండా భవిష్యత్తును నిర్ణయించుకోవాలని ఆయన సూచించారు. నేటి విద్యార్థులు, యువత ఆన్ లైన్ లో అవసరం లేని వాటి జోలికి వెళ్ళి, జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆయన అన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.చందన మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే పుస్తకాలతో పాటు దేశ నాయకులు జీవిత చరిత్రను, కరెంట్ ఎఫైర్స్, జనరల్ నాలెడ్జ్ లాంటి పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ చెప్పినట్లు కలలు కనండి, ఆ కాలంలోనే నిజం చేసుకోండని ఆమె విద్యార్థులను కోరారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్, వైస్ ప్రెసిడెంట్ లింగయ్య, ప్యానల్ & రిటైనర్ న్యాయవాదులు మామిడి వెంకట్ రెడ్డి, దంతూరి సత్తయ్య, డేవిడ్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యులు స్వామి, సీనియర్ న్యాయవాది జగతయ్య, బార్ అసోసియేషన్ కల్చరల్ కార్యదర్శి శ్రావణ్ కుమార్, పారా లీగల్ వాలంటీర్ కొడారి వెంకటేష్, పాఠశాల/కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ స్మిత, మండల న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది సాయిదీఫ్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# బిజెపి తీర్థం పుచ్చుకున్న బీఎస్పీ బిఆర్ఎస్ నాయకులు

- నమ్మి గెలిపించండి అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- కొత్తకోట మదనాపురం ముఖ్య కార్యకర్తల మీటింగ్
- పార్లమెంటు బిజెపి అభ్యర్థిని డీకే అరుణ

దేవరకద్ర ప్రతినిధి, ఏప్రిల్ 13(తీన్మార్ న్యూస్): ఈ దేశ ప్రగతి ధర్మ పరిరక్షణ బీజేపీ తోనే సాధ్యం పార్లమెంటు బిజెపి అభ్యర్థిని అరుణమ్మ అన్నారు. వనపర్తి జిల్లా కొత్తకోట మండలం మహబూబ్ నగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరుణమ్మ ఎన్నికల ప్రచారం లో భాగంగా శనివారం దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట, మదనాపురం మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం, కొత్తకోట మదనాపురం మండలలకు చెందిన బీఎస్పీ బిఆర్ఎస్ నాయకులు బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బీఎస్పీ నాయకులు కుర్మన్న, బురాన్, బిఆర్ఎస్ విష్ణువర్ధన్ రెడ్డి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ





ఆధ్వర్యంలో పార్లమెంటు కన్వీనర్ డోకూర్ పవన్ కుమార్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ దేశానికి బీజేపీ ప్రభుత్వం అవసరం, కేంద్రం చేసిన సంక్షేమ పథకాల పనులను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అరుణ అంతకు ముందు పార్టీ ముఖ్య నేతలు మాట్లాడుతూ అరుణమ్మ గెలుపులో ప్రతి కార్యకర్త భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దేవరకద్ర బాలన్న, కొత్తకోట మండల నాయకులు భరత్ భూషణ్, మదనాపురం నాయకులు రామకృష్ణారెడ్డి, మాధవరెడ్డి, బిట్టు, బాబు, యాదగిరి, శ్రీనివాస్, అంజి, రవి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలకు ప్రాధాన్యత పెరగాలి



- కాంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే దయానంద్ ముదిరాజ్

వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 13(తీన్మార్ న్యూస్): వనపర్తి పట్టణంలో కాంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటున్న సందర్భంగా నీటి సమస్య రాకుండా ప్రజలందరు ఇంకుడు గుంతలకు ప్రాధాన్యత పెంచాలని కోరారు. ఇంకుడు గుంతలపై ప్రజలకు పూర్తి అవగాహన కలిపించే బాధ్యత అధికారులపై ఉందని భావి తరాలకు నీటిని అందజేయ్యాలి అది అందరి పై ఉందని ప్రస్తుతం బెంగుళూరు లో నీటి సమస్య ఇందుకు ఉదాహరణ ప్రజలకు నీటి సమస్య కలగకుండా ప్రణాళిక రూపొందించాలని నీటి సమస్య ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి ఉండాలని కోరారు.

# పార్లమెంట్ ఎన్నికల విధులను సమన్వయంతో నిర్వహించాలి

**– జిల్లా ఉప ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి**



వరంగల్, ఏప్రిల్ 13 (తీన్మార్ న్యూస్): శనివారం జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో డిఆర్ఓ శ్రీనివాస్ తో కలసి ఎన్నికల వ్యయ, ఫిర్యాదుల పరిష్కరణ, మాన్ పవర్ మేనేజ్మెంట్, ఎంసిసి, ఎంసీఎంసి, లా అండ్ ఆర్డర్, బ్యాలెట్ పేపర్ నిర్వహణ, తదితర నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉప ఎన్నికల అధికారి సంధ్యారాణి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగివుండాలని అన్నారు. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఇతర వస్తువుల సీజ్ చేసిన సందర్భాలలో అన్ని బృందాలు సమన్వయం చేసుకోవాలని సూచించినారు. జిల్లాలోని చెక్ పోస్టులలో వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగా, పకడ్బంధీగా జరిగేలా చూడాలని, పట్టుబడిన వాటిని ఎన్నికల నియావళి మేరకు నిర్వహించాలని, ఎన్నికల సమయంలో సామాన్యులకు ఇబ్బందులు కలగకుండా పట్టుబడిన వాటిపై బృందాల ద్వారా సమక్షించుకుని త్వరగా చర్యలు తీసుకోవాలన్నారు. తగిన ఆధారాలను చూపించి నగదును విడిపించుకునే వెసులుబాటు ఉంది అనే విషయాన్ని వివరించాలని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ గురించి తెలియజేయాలని సూచించారు. పి.డబ్ల్యు.డి ఓటర్స్ పోలింగ్ లొకేషన్స్ వారిగా వీల్ చైర్స్ సిద్ధంగా ఉంచుకోవాలని, వాలంటీర్స్ నియామకంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, NCC, NSS, వీరికి ప్రాధాన్యత నివ్వాలన్నారు. ఓటర్ల శాతం పెంచుటకు sveep కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. నోడల్ అధికారులు ప్రతి రోజు రిపోర్ట్ లు నిర్ణిత ఫార్మాట్ లో సమర్పించాలని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే రిటర్నింగ్ అధికారి, వరంగల్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సమావేశములో జిల్లా నోడల్ అధికారులు , డీసీవో సంజీవ రెడ్డి,డిబిసిడిఓ పుష్పా లత, జెడ్పి సీఈఓ రాం రెడ్డి, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, పర్యవేక్షకులు రమేష్, విశ్వ నారాయణ, ఈడీఎం రాజ్కుమార్, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ బండి కృష్ణ ఆశయ సాధన కోసం పని చేయాలి

**– సిపిఎం మండలం కార్యదర్శి వర్గ సభ్యులు సిలివేరు రాజు**



రంగారెడ్డి జిల్లా (తీన్మార్ న్యూస్) ప్రతినిధి ఏప్రిల్13: మంచాల, ఏప్రిల్ 13(తీన్మార్ న్యూస్): మండలంలోని లోయపల్లి గ్రామ సిపిఎం పార్టీ మాజీ శాఖ కార్యదర్శి బండి కృష్ణ 3వ వర్ధంతి సందర్భంగా ఘనంగా జోహార్లు అర్పించారు.

చిన్ననాటి నుండి ఎర్ర జెండా చేత బట్టి గ్రామంలో యువజన సంఘం నాయకుడిగా, ప్రజా నాట్య మండలి కళాకారుడిగా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడిగా పని చేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం చివరి వరకు పని చేసారు . గ్రామంలో వార్డ్ సభ్యుడిగా ఎన్నికై గ్రామ సమస్యల పరిష్కారం కోసం అధికారులను ప్రశ్నించి ప్రజల్ని ఐక్యం చేసి పోరాటం నడిపించారు. హైస్కూల్ చైర్మన్ గా ఎన్నికై పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థుల కనీస అవసరాలు త్రాగునీరు, తరగతి గదులు, పాఠశాల ఫర్నిచర్ కోసం కృషి చేశారు గ్రామంలోని ప్రజలందరిని నవ్వుతు పలకరిస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయూడన్నారు. బండి కృష్ణ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంల ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్, పార్టీ గ్రామ శాఖ కార్యదర్శులు వెంకటేష్, మహేష్, మాజీ ఉ ప సర్పంచ్ జానీ గీత, కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్, నాయకులు జంగయ్య, వెంకటయ్య, అక్కలయ్య, యాదయ్య, రాజు, లింగం, దినేష్, శ్రీకాంత్, కిరణ్, శేఖర్, సాయి, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలకు సమకూరిన సీసీ కెమెరాలు



నేరేడుచర్ల, ఏప్రిల్ 13(తీన్మార్ న్యూస్): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు 2003–2004 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.30,000/– లు వెచ్చించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటిని స్థానిక ఎస్సై రవీందర్ చేతుల మీదుగా ప్రారంభించారు.20 సంవత్సరముల క్రితం తాము చదువుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల పై ప్రేమాభిమానాలు గౌరవానికి సూచికగా సీసీ కెమెరాల ఏర్పాటు తలపెట్టామని పాఠశాల భద్రతకై ప్రధానోపాధ్యాయులు, బట్టు మధు, కోరిన వెంటనే తమ బ్యాచ్ పూర్వ విద్యార్థులు అందరూ సహకరించగా 30 వేలతో ఇట్టి కార్యక్రమం చేపట్టామని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. ఎస్సై రవీందర్, మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో విద్యాసంస్థల భద్రత దృష్ట్యా పాఠశాల పూర్వ విద్యార్థులు సిసి కెమెరాలు 30 వేల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ పాఠశాలలో రాత్రి కాపలాదారు లేని సందర్భంలో పాఠశాల యందు విలువైన సామాగ్రి రికార్డుల భద్రత ప్రశ్నార్థకంగా మారిన సందర్భంలో వాటి భద్రతకై పూర్వ విద్యార్థులను కోరిన వెంటనే స్పందించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల తోపాటు ఏఏపీసి చైర్మన్ ఇంజమూరి శ్రావణి, ఉపాధ్యాయిని ఉ పాధ్యాయులు, వై నరసకుమారి, పి.పద్మావతి, ఎం.సైదులు, రషీద్ ఖాన్, కే.వెంకటేశ్వరరావు, సిహెచ్ ప్రభాకర్ రెడ్డి, ఏ.అన్నపూర్ణ, ఎన్ నరసింహ రావు, పి.కళ్యాణి, డిరవి, ఎం.కృష్ణ ప్రసాద్, కే.శ్రీనివాసరావు, కే.స్రవంతి, పి.కల్పన, కె.శ్రీనివాస్ రెడ్డి, జి.సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తాం

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



హనుమకొండ, ఏప్రిల్ 13 (తీన్మార్ న్యూస్): రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ సీజన్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తామని, అందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం నాగారంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం, కమలాపూర్ మండలం అంబాల, కమలాపూర్ మార్కెట్ యార్డ్ లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ సందర్భంగా ఆయా కేంద్రాల నిర్వహకులు, స్థానిక రైతులతో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఏ రోజు నుండి ధాన్యం వస్తుంది, ఎంత కొనుగోలు చేశారు, ధాన్యంలో తేమశాతం ఎంత ఉంటుంది, ఎంతమంది రైతులు ధాన్యం ఆరబోశారు, ఏ ఏ రకం ధాన్యం వస్తుంది, ధాన్యం శుభ్రపరిచే యంత్రం (ప్యాడీ క్లీనర్ )ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉందా, కొనుగోలు చేసే ధాన్యాన్ని ట్యాగింగ్ చేసిన ఏ ఏ మిల్లులకు తరలిస్తున్నారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా, రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను నమోదు చేస్తున్న విషయం, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లు ఉన్నాయా, ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిధిలో ఎంత ధాన్యం వస్తుందని అంచనా వివరాలను, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తూకానికి సంబంధించిన ఏర్పాట్లు, తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తూకాలు కొనసాగుతుండగా వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద దాన్యం కొనుగోలు ప్రక్రియ మొదలైందన్నారు. పది రోజుల క్రితమే జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఐకెపి, పిఏసిఎస్ ల ద్వారా 150 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేపడుతున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి ప్రత్యేకంగా శిక్షణ కూడా ఇచ్చినట్లు పేర్కొన్నారు. కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, సివిల్ సప్లై అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా మొత్తం సీజన్ కూడా సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యం కొనుగోళ్ళను వెంటనే ప్రారంభించాలని, తూకం వేసిన ధాన్యాన్ని త్వరగా మిల్లులకు తరలించాలని కలెక్టర్ సూచించారు. ధాన్యంలో తేమ శాతం లేకుండా చూసుకోవాలని, ధాన్యం నాణ్యంగా ఉండే విధంగా రైతులు చూసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఏవైనా ఇబ్బందులు తలెత్తితే అధికారులు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ధాన్యం కొనుగోలు లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం శుభ్రపరిచే యంత్రం ( ప్యాడి క్లీనర్ )అందుబాటులో ఉండాలన్నారు. ధాన్యం శుభ్రపరిచే యంత్రంతో ధాన్యాన్ని శుభ్రం చేయించాలన్నారు. ధాన్యంలో తేమ, తాలుశాతం లేకుండా రైతులు చూసుకోవాలన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను నమోదు చేసి రైతులకు పేమెంట్ అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వసంత లక్ష్మి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ మహేందర్, అగ్రికల్చర్ ఎడి దామోదర్ రెడ్డి, తహసిల్దార్లు చల్ల ప్రసాద్, మాధవి, సివిల్ సప్లై డీటీ కృష్ణ, ఇతర అధికారులతో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# హక్కులు, బాధ్యతలు టిఎస్ యూటిఎఫ్ కి రెండు నేత్రాలాంటివి






రామన్నపేట, ఏప్రిల్ 13(తీన్మార్ న్యూస్): ఉపాధ్యాయుల సంక్షేమం కోసమే కాదు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రెండు నేత్రాలు అని యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ అన్నారు. సంఘం 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ చేశారు. అనంతరం రామన్నపేట మండలం వనరుల కేంద్రం ఆవరణలో మహనీయుల మాసం సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిరావు ఫూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్ముల సేవలు మరువలేనివని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి వి.శ్రీధర్ అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం వారు చేసిన పోరాటాలు ఆదర్శనీయమని జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు అనిల్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, ఉ పాధ్యాయులు జనపాల కిషన్, చైతన్య భారతి, శ్రీనివాస్, ఎమ్మార్సీ సిబ్బంది భిక్షం, విజయ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో కోతలకు పాల్పడితే కఠిన చర్యలు

**సకాలంలో సీఎంఆర్ బియ్యాన్ని అప్పగించండి**

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్**



జనగామ, ఏప్రిల్ 13 (తీన్మార్ న్యూస్): శనివారం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అన్ని మండలాల రైస్ మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్స్ తో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సివిల్ సప్లైస్ కమిషనర్ డీఎస్. చౌహాన్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ బ్యాగులను సరైన విధంగా నిర్వహించాలన్నారు. ఎక్కడ కూడా ఎలాంటి సమస్య రాకుండా చూడాలని రైస్ మిల్లర్లను కోరారు. అలాగే జిల్లా కలెక్టర్ ఇచ్చిన సూచనల ప్రకారం ఎక్కడైనా ధాన్యం కొనుగోళ్లలో తరుగు, తదితర అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైస్ మిల్లర్లు సకాలంలో ఎఫ్సీఐ కి ఇవ్వాల్సిన సీఎంఆర్ వానాకాలం బియ్యాన్ని అప్పగించాలన్నారు. ధాన్యం అన్ లోడింగ్ వేగంగా పూర్తిచేయాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రాల వద్దకు లారీలను సకాలంలో పంపించాలని లారీ కాంట్రాక్టర్స్ ను ఆదేశించారు.

ఎటువంటి ఆలస్యం చేయరాదన్నారు. ఎక్కడా ఎలాంటి నిర్లక్ష్యం తగదన్నారు. జిల్లాలో సీఎంఆర్ డెలివరీ 35 శాతంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో డీసీఎస్ఓ రోజా రాణి, డీఎం సీఎస్ ప్రసాద్, డీటీ సీఎస్ లు శ్రీనివాస్, దేవా, రైస్ మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

# 3723 కేజీల నిషేధిత గంజాయి దహనం చేసిన డిస్ట్రిక్ట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**



భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 13 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని 13 పోలీస్ స్టేషన్లలో నమోదైన 55 కేసుల్లో వివిధ సందర్భాల్లో నిందితుల వద్ద నుండి సీజ్ చేసిన 3,723 కేజిల నిషేధిత గంజాయిని శనివారం హేమచంద్రాపురం గ్రామ శివార్లలోని నిర్మానుష అటవీ ప్రాంతంలో పర్యావరణ కాలుష్య నియంత్రణా నిబంధనలను పాటిస్తూ జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది.దహనం చేసిన నిషేధిత గంజాయి విలువ సుమారుగా 9 కోట్ల 31 లక్షల రూపాయలు ఉంటుంది.జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ రోహిత్ రాజు ఐపిఎస్ మరియు సభ్యులైన భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ల ఆధ్వర్యంలో కోర్టు వారి అనుమతి తీసుకుని ఈ నిషేధిత గంజాయిని ఈ రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు దశల వారీగా విభజించి దహనం చేయడం జరిగింది. ముందుగా జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ అయిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పోలీస్ స్టేషన్ల వారీగా కొన్ని భాగాలుగా విభజించిన గంజాయిని హెడ్ క్వార్టర్స్ నందు తూకం వేసి పరిశీలించారు. అనంతరం దహనం కొరకు సిద్ధం చేసిన మొత్తం గంజాయిని దగ్గర్లోని అటవీ ప్రాంతానికి తరలించి తగలబెట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ %చీణూూ% యాక్ట్ లోని నియమ నిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయిని ఈ రోజు దహనం చేయడం జరిగిందని తెలియజేసారు.కొందరు అక్రమార్జనలో భాగంగా గంజాయిని విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారని, ఈ విధంగా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా రహస్య బృందాల్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపై మత్తుకు బానిసలై గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తో డిఎస్పీలు రెహమాన్, సతీష్ కుమార్ మరియు డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,సీఐ శ్రీనివాస్, ఆర్ఐలు, సీఐలు, సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



# అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ను ఆవిష్కరించిన కలెక్టర్ పి. ప్రావీణ్య



వరంగల్, ఏప్రిల్ 13 (తీన్మార్ న్యూస్): అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ను కలెక్టర్ పి. ప్రావీణ్య శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అగ్నిమాపక అధికారులకు సూచించారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101 నెంబర్ కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి భగవాన్ రెడ్డి, సహాయ అగ్నిమాపక అధికారి జయపాల్ రెడ్డి,హన్మకొండ, వరంగల్ జిల్లాల స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు రవీందర్, నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



దేవరకద్ర ప్రతినిధి, ఏప్రిల్ 13(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, మదనాపురం మండలం, దంతనూరు గ్రామానికి చెందిన ఎండి ధౌలేష మృతి చెందడంతో బాధిత కుటుంబానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఆదేశాల సూచనల మేరకు మేరకు బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గజ్జల నాగన్న, గ్రామ అధ్యక్షులు ఉప్పరి వెంకటన్న ,రాజావర్ధన్ రెడ్డి, ఎక్స ఎంపీటీసీ నాగరాజు గౌడ్, గుగ్గిల రాములు, ఎర్ర కృష్ణయ్య, నరేష్ సాగర్, ఉప్పరి కురుమన్న, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి ఆపన్న హస్తం అందించిన మేఘారెడ్డి



వనపర్తి నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 13(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామానికి చెందిన పిడుగు పాపమ్మ భర్త పిడుగు చెన్నారాయుడు నిన్న మరణించారు. ఇట్టి విషయాన్ని గ్రామ కాంగ్రెస్ నేతలు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకువెల్లగా మానవతా దృక్పథంతో స్పందించిన నేత దహణసంస్కారాల నిమిత్తం రూ.5000/- ఆర్థిక సహాయం ప్రకటించారు. ఇట్టి సహాయాన్ని స్థానిక నాయకుల ద్వారా మృతురాలి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ గౌని వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బోయిని రమేష్, నాయకులు బాలు, బాల వెంకటయ్య, చిన్న గుంట రాములు, చిన్న గుంట సాయిలు, పి. ఆంజనేయులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల కార్యవర్గం ఏర్పాటు



### - చేసిన మండల అధ్యక్షులు తిరుపతయ్య

వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 13(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండల కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ అనుమతితో మండల అధ్యక్షుడు కె.తిరుపతయ్య(గున్న) అధ్యక్షతన, మండల కార్యవర్గం వేయబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొని, నూతన కమిటీ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పెబ్బేర్ ఇంచార్జ్ కొత్త కాపు శివారెడ్డి, జిల్లా కార్యదర్శి ముప్పూరు చెన్నయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సి.యాదయ్య, శంకర్ గౌడ్, జగత్పల్లి విష్ణు, రామ్ నరేష్(జర్నలిస్ట్), రాము, రవి, సురేష్, చుక్క నరేష్, రుక్మారెడ్డి, రాజేష్, నరేష్, మహేష్, మధు, జి.నరేష, తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత



సిటిబ్యూరో: అక్రమంగా నిల్వ చేసిన పిడిఎస్ బియ్యాన్ని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ ఎన్ఓటి పోలీసులు శనివారం పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం. సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అవంతీనగర్‌లోని ఓ ఇంట్లో పిడిఎస్ రైస్‌ను అక్రమంగా నిల్వ చేశారని పోలీసులకు సమాచారం వచ్చింది. వెంటనే అక్కడికి చేరుకున్న బాలానగర్ ఎస్ఓటి పోలీసులు ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన 400 కిలోల పిడిఎస్ రైస్‌ను స్వాధీనం చేసుకున్నారు. బియ్యం అక్రమంగా కొనుగోలు చేసి నిల్వ చేసిన ఓం ప్రకాష్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు కిరాణాషాపు నిర్వహిస్తున్నాడు. కేసు దర్యాప్తు కోసం నిందితుడిని సనత్‌నగర్ పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సనత్‌నగర్ పోలీసులు తెలిపారు.

# మేడారంలో జాతరలో చోరీ గురైన ఫోన్లను చేదించిన ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి

### బాధితులకు సెల్ ఫోన్లను అందజేసిన ఎస్ఐ

తాడ్వాయి, ఏప్రిల్ 13 (తీన్మార్ న్యూస్): తాడ్వాయి మండలంలోని మేడారంలో మహా జాతరలో కొంతమంది వ్యక్తుల మొబైల్ ఫోన్లు కొద్దిరోజుల క్రితం చోరీకి గురయ్యాయి. దీంతో ఆ బాధ్యులు పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేసుకున్నారు. మండల ఎస్సై శ్రీకాంత్ రెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి ట్రేస్ అవుట్ చేసి చోరీకి గురైన సెల్ఫోన్లను ఛేదించారు. శనివారం మధ్యాహ్నం పోలీస్ స్టేషన్లో నార్లపూర్ గ్రామపంచాయతీ ఎలుపాక గ్రామానికి చెందిన జజ్జరి రాకేష్, నల్లబెల్లి మండలం లెక్కలపల్లి గ్రామం ఎద్దు రామ్మూర్తి, కాటారం మండలం ఆవుల వెంకటేష్ అనే బాధితులకు సెల్ ఫోన్లను అందజేశారు. సెల్ ఫోన్లు పోగొట్టుకున్న మిగతా వారిని కూడా అతి త్వరలోనే దొరకబట్టి అందజేస్తామని తెలిపారు.



ఈ మేరకు బాధితులు పోలీసులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి డియం కావ్య

### శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి సమావేశం

భూపాలపల్లి, ఏప్రిల్ 13 (తీన్మార్ న్యూస్): ఈ సమావేశం సందర్భంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం చిట్యాల మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేస్తానన్నారు. కేంద్రంలో బీజేపీ పార్టీ పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రానికి చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోగా 32 వేల ఉద్యోగాలను కల్పించిదన్నారు. ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ప్రజల ఆదరణను పొందుతుందని అన్నారు. వరంగల్ జిల్లాలో పేదలకు వైద్యం అందించడంతో పాటు, కడియ ఫౌండేషన్ ద్వారా అనేక సేవలు అందించాని ఎంపీ అభ్యర్థి కడియం కావ్య తెలిపారు. భారతీయ జనతా





పార్టీ పదేళ్ల పాలనలో వరంగల్ జిల్లా అభివృద్ధికి చేసింది ఏమీ లేదు. కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వలేదు, స్థానికులకు ఉపాధి అవకాశాలు లేక నష్టం పోయారని పేర్కొన్నారు. బీజేపీ అంటేనే మతతత్వ పార్టీ, దుర్మార్గపు పార్టీ అని అన్నారు.

బీజేపీ సర్కార్‌లో దళితులకు అన్యాయం జరుగుతోందని వెల్లడించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అని ఎవరికి ఓటు వేసిన నష్టపోయేది ప్రజలే అన్నారు. భారతీయ జనతా పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజలకు మరిన్ని కష్టాలు తప్పవని పేర్కొన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14 ఎం.పీ స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదిస్తే మీతో ఉండి ఈ నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేస్తానని వరంగల్ కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, జాతీయ కార్యదర్శి కత్తి వేంకట స్వామి, మహిళా జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, మార్క విజయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాం నరసింహారెడ్డి, జడ్పిటిసిలు తిరుపతి రెడ్డి, ఎంపీటీసీ అనిల్, మాజీ జడ్పిటిసి సాయిలు, మరియు ముఖ్య నాయకులు కిషన్ మధు వంశీకృష్ణ రాయకుండు, కామిని రత్నాకర్ రెడ్డి మరియు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం పై పాఠశాలలో అవగాహన సదస్సు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎలిగేండ్ల వెంకటేష్

ధన్వాడ, ఏప్రిల్ 13 (తీన్మార్ న్యూస్): నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలోని శ్రీ సాయి సరస్వతి విద్యా మందిర్ (హై స్కూల్) కరస్పాండెంట్ మరాఠీ నారాయణ ఆధ్వర్యంలో ప్రతి శనివారం జరిగే కార్యక్రమాల్లో భాగంగా ఈ వారం ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ముదిరాజ్ పాల్గొని, విద్యార్థులకు విద్యతోపాటుగా సమాచార హక్కు చట్టం-2005 పరిచయం, దీని యొక్క ప్రాధాన్యత, ఆర్టీఐ గురించి వివరిస్తూ సెక్షన్ లు 6(1), 4(4), 2(J)(2), 6(2), 6(3) గురుంచి సెక్షన్ లు 7(1), 7(3), 19(1), 19(3) గురించి అక్కడున్న విద్యార్థులకు తగ్గట్టుగా బోర్డుపై సమాచారం కోసం దరఖాస్తు రాసే విధానం గురుంచి , వివిధ సెక్షన్ల గురించి వివరించడం జరిగింది. తర్వాత స్కూల్ కరస్పాండెంట్, స్టాఫ్ అందరు కలసి సన్మానం చేయడం



జరిగింది

# లచ్చమ్మ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

### చిన్నారులను ఆదుకుంటా అని హామీ ఇచ్చిన మంత్రి సీతక్క

వెంకటాపూర్, ఏప్రిల్ 13 (తీన్మార్ న్యూస్): పంచాయితీరాజ్,గ్రామీణ అభివృద్ధి,స్త్రీ-శిశు,సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) ఆదేశాల మేరకు వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన కాగిత లచ్చమ్మ కుటుంబానికి నిత్యవసర సరుకులను అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నర్సింగాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు పుణ్యమూర్తి, సంపత్, ఉపాధ్యక్షులు గొర్రె రాజయ్య, సీనియర్ నాయకులు సాదు శంకర్, గాజబోయిన దేవేందర్, పొలం లక్ష్మయ్య, దీగిని సమ్మయ్య, దొనకొండ ప్రభాకర్ రెడ్డి, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉడత సమ్మయ్య, కన్నెబోయిన దేవేందర్, యూత్ అధ్యక్షులు గాజబోయిన శ్రీకాంత్, ఉ



పాధ్యక్షులు అల్లం రాజు, ఉడుత ప్రశాంత్, గుంటి మల్లయ్య, తునుకునూరి రమేష్, కొలుగూరి కుమార్ మరియు పలువురు నాయకులు పాల్గొనడం జరిగింది.

# సీతక్క పిఏ సతీష్ ను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మంగపేట, ఏప్రిల్ 13 (తీన్మార్ న్యూస్): శనివారం మణుగూరు మండల కేంద్రంలోని సురక్ష బస్టాండ్ ఏరియా వాస్తవ్యులు మంత్రి సీతక్క పిఏ సతీష్ తండ్రి బండారి వెంకటేశ్వర్లు మొన్నటి రోజున చనిపోగా వారి స్వగృహనికి వచ్చి అయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి ఓదార్చారు.

ఈ కార్యక్రమములో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏంపల్లి సమ్మయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లన్న, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, యూత్ మండల



ఉపాధ్యక్షులు కుర్సం రమేష్, బూర్గుల సతీష్ తదితరులు పాలొగొన్నారు.

# నేడు జరగనున్న మెపా నర్సంపేట డివిజన్ కమిటీ ఎన్నిక



### - ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్

వరంగల్, ఏప్రిల్ 13 (తీన్మార్ న్యూస్): ఆదివారం సాయంత్రం 4.గం.లకు నర్సంపేట పట్టణంలోని MFC హొటల్ నందు మెపా (ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) నర్సంపేట డివిజన్ కమిటీ ఎన్నిక ఉంటుందని, ఈ కమిటీకి ముఖ్య అతిథిగా మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరు అవుతారని వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, మెపా నర్సంపేట డివిజన్ కన్వీనర్ పెండ్యాల యాదగిరి లు మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ లోని ముదిరాజ్ బంధువులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

**ప్రపంచ మేధావి అంబేద్కర్**
**బహుముఖ ప్రజ్ఞావంతుడు అంబేద్కర్**
**నవ భారత నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్**
**మహారాష్ట్రలో జన్మించిన మహానీయుడు**
**రత్నగిరి జిల్లాలో రత్నమై వెలిగిన అంబేద్కర్!!**
**భారత జాతికి వెలుగు అంబేద్కర్**
**అంటరానితనం నిర్మూలనే తన ధ్యేయం**
**అంటరానితనం పై అలుపెరుగని సమరం**
**అంబేద్కర్ ఒక అక్షర గళం అక్షర యుద్ధం!!**
**చీకట్లు చీల్చిన వేగుచుక్క అంబేద్కర్**
**అపర మేధావి అనగారి వర్గాలకు ఆశాజ్యోతి**
**మానవత విలువలను కొనియాడిన మహానీయుడు**
**అందరివాడు మన అంబేద్కర్!!**



**రచన**
**దేవులపల్లి రమేశ్**
**సిద్దిపేట జిల్లా, నంగునూర్**
**చరవాణి :9963701294**

# రుణమాఫి అడిగితే బెదిరిస్తున్నారు

సూర్యాపేట: కోదాడ బిఆరెస్ సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మాట్లాడారు. కండ్ల ముందే నీళ్లు పోతున్నా ఇవ్వలేని రండలు కాంగ్రెస్ వాళ్లు. చంద్రబాబు, వైస్సార్ హయాంలోనూ నోరు మూసుకున్న రండలు మీరే. ఆరోగ్యం బాగాలేకున్నా రైతుల కోసం తిరుగుతున్న పోరాటయోధుడు కెసిఆర్. జేబులో కతెర పెట్టుకునే వాడు... జేబు దొంగ నే... మంది లాగులు ఊడగొట్టి ఏమి చూస్తావు రేవంత్ రెడ్డి. సీఎం అయింది దీని కోసమేనా... ఇది రండల ప్రభుత్వం. ఏదీ చేత కావడం లేదు. కేసులు పెడితే ఏమవుతుంది. పార్టీ లేకుండా చేస్తారు ఆట... నీవల్ల కాదు.. ఇద్దర్ని మడత పెట్టి కొట్టిన ఘనత కెసిఆర్ ది..

కానీ ఇవ్వాళ జనరేటర్ కొనడానికి రైతులు బారులు తీరాల్సి వస్తుంది. మీరు చెప్పే మార్పు... ఉన్నవి వుండబీకడమా...? నువ్వు జేబు దొంగ కావొచ్చు మొదలు... ఇపుడు సీఎం అని గుర్తు పెట్టుకో. గత పదేళ్లలో ప్రభుత్వం ఏనాడైనా కేసులు పెట్టమని చెప్పామా. ఎవరి కోసం ఏ స్కీమ్ పెడదాం అని ఆలోచించాం. కానీ వీళ్ళు పొద్దున్న లేస్తే... దొంగ మాటలే. రేవంత్ లాగానే ఉత్తమ్ కూడా ఉత్తర కుమార ప్రగల్బాలు పలుకుతున్నాడు. 60 ఎండ్ల దుర్మార్గం పాలన చేస్తే ఫ్లోరోసిస్ అవతరించింది..

కేసీఆర్ గారు ఫ్లోరైడ్ ను పారదోలారు. ఆనాడు నల్లగొండ లో 3 నుంచి 4 లక్షల ధన్యమే పండగా.. నేడు 40 లక్షల ధాన్యం పండించి దేశానికి నల్లగొండ ధాన్యగారం అయింది. ఓటు వేయించుకుని అబద్దపు పాలన చేస్తున్నారు. 420 హామీలు ఇచ్చారు... మోసం చేస్తున్నారని అన్నారు.

డిసెంబర్ 9 నుంచి ఇస్తానన్న ఆరు గ్యారంటీ లు... ఎటూ పోయాయి. రైతుబంధు 15 వేలు ఎటూ పోయే. అన్ని పంటలకు ఇస్తాన్నన రూ.500/- బోనస్ ఎటూ పోయే. కాంగ్రెస్ హామీలు అడిగితే కెసిఆర్ నూ బొంద పెట్టాలి అంటున్నారు. రుణమాఫీ అడిగితే... బెదిరిస్తున్నారు..

మాట ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలి. కెసిఆర్ ఎప్పుడైనా చేయగలిగిందే చెప్పాడు. చేపిందే అమలు చేసి చూపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అక్రమ కేసులు పెడుతున్నారు. పోలీసులను అడ్డం పెట్టుకునే పాలన చేసే మీరూ రండలు. అక్రమ కేసులు పెట్టే మీరు రండలు. కెసిఆర్ హయాంలో ఇవి లేవు. ప్రజలకు అవసరం అయినా పథకాలు ఇచ్చే ప్రయత్నం జరిగింది.

బిఆరెస్ కార్యకర్తలనూ వేదిస్తే ఊరుకోము. కాంగ్రెస్ పార్టీ మోసపు మాటలనూ ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఉత్తమ్ కుమార్ రెడ్డికి నీళ్ల ముచ్చట అడిగితె... అర్థం కావట్లేదు అట.ఉత్తమ్ పెద్ద అసమర్థుడు. కాంగ్రెస్ హయాంలో ప్రజల కష్టాలు మరింత పెరిగాయి. వీటినే ప్రజల్లోకి విసత్రుతంగా తీసుకెళ్లాలి. గుజరాత్ మోడల్ పాలన అంటే... దుర్మార్గలేనని అయన అన్నారు.

# వీధికుక్క దాడిలో యువకుడి మృతి



నందిపేట్: వీధి కుక్క దాడిలో తీవ్రంగా గాయపడిన ఓ యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా నందిపేట మండల కేంద్రంలో చోటుచేసుకున్నది.

నందిపేట్ మండల కేంద్రానికి చెందిన బొడ్డు మహేశ్ (36) లక్కంపల్లి సెజ్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 8న నైట్ డ్యూటీ చేస్తుండగా..

తెల్లవారుజాము 4 గంటల ప్రాంతంలో బయట నిద్రిస్తున్న మహేశ్‌పై ఓ వీధికుక్క ముఖంపై దాడిచేసింది. తీవ్ర రక్తస్రావంతో ఉన్న మహేశ్‌ను తోటి ఉద్యోగులు స్థానిక దవాఖానకు అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం జిల్లా దవాఖానకు తరలించారు. మరుసటి రోజు నుంచి ఇంటి వద్దే చికిత్స పొందుతున్న మహేశ్ గురువారం రాత్రి వాంతులు చేసుకొని మృతి చెందాడు.

# అదిలాబాద్ నుంచి టీచర్ల మధ్యే పోటీ

అదిలాబాద్: ఆదిలాబాద్ లోక్ సభ బరిలో ఈసారి ముగ్గురు ఆదివాసీ అభ్యర్థుల మధ్య ఆసక్తికర పోరు నెలకొంది. ఎస్టీ రిజర్వ్ పార్లమెంటు నియోజక వర్గంలో ప్రధాన పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ లు ఈసారి ఆదివాసులకే అభ్యర్థిత్వాలు ఖరారు చేయడం ఒక ఎత్తైతే పోటీ చేస్తున్న ముగ్గురు అభ్యర్థులు ఉపాధ్యాయ వృత్తి నుంచి రాజకీయాల వైపు రావడం ఆసక్తికర పరిణామం. 2019 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సోయం బాపురావు, ప్రత్యర్థి మాజీ ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి గోడం నగేష్ పై 58 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించగా కాంగ్రెస్ అభ్యర్థి నరేష్ జాదవ్ మూడోస్థానంలో నిలిచారు. మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈసారి కొత్తగా కాంగ్రెస్ అధికారంలోకి రావడం సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందుగానే సభల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆదివాసీకే సీటు ఖరారు చేయడంతో ముగ్గురు ఆదివాసీ గోండు తెగకు చెందిన అభ్యర్థుల మధ్య పోటీ రసవత్తరంగా మారింది.

ఆదిలాబాద్ సిట్టింగ్ ఎంపీ స్థానాన్ని చేజారనివ్వకుండా బీజేపీ గట్టి ప్రయత్నాలు చేస్తుంది. బీఆర్ఎస్ నుంచి వలస వచ్చిన మాజీ ఎంపీ గోడం నగేష్ కు టికెట్టు ఖరారు చేయడంతో పాటు ఆదివాసీల ఓట్లపైనే పూర్తిగా గురిపెట్టిన పార్టీ అధిష్టానం వ్యూహాత్మకంగా ఒక్కో పోలింగ్ బూత్ కు 370 ఓట్లు తగ్గకుండాప్రణాళికలు రచిస్తుంది. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో 2111 పోలింగ్ బూత్ లు ఉండగా బోథ్, ఆసిఫాబాద్, ఖానాపూర్ మూడు ఎస్టీ నియోజక వర్గాల్లో పట్టుసాధించేందుకు ఇప్పటి నుంచే పార్టీ నేతలు పావులు కదుపుతున్నారు. మిగతా పార్టీల కంటే గోడం నగేష్(ప్రచారంలో ముందు వరుసలో ఉన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా ఇదే నియోజక వర్గం నుంచి ముధోల్, నిర్మల్, ఆదిలాబాద్, సిర్పూర్ టి సెగ్మెంట్ల నుంచి బీజేపీ ఎమ్మెల్యేలు నలుగురు గెలుపొందడంతో విజయం ఖాయమనే ధీమావ్యక్తమవుతుంది. అయితే పార్టీ టికెట్టు దక్కక నైరాశ్యంలో ఉన్న ఎంపీ సోయం బాపురావు హైకమాండ్ నేతలతో టచ్ లోనే ఉన్నా పార్టీ ప్రచారానికి దూరంగా ఉంటున్నారు.

గత పది రోజులుగా ఢిల్లీలోనే మకాం వేసిన సోయం బాపురావు ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. తనకు కేంద్రంలో నామినేటెడ్ పదవి ఇస్తానంటేనే గోడం నగేష్ తో కలిసి ప్రచారంలో పాల్గొంటానని తేల్చి చెప్పడం గమనార్హం. మాజీ ఎంపీ రమేశ్ రాథోడ్ కూడా పార్టీకి దూరంగానే ఉండటంతో లంబాడల ఓట్లు ఈసారి ఎటువైపు దారిమళ్లుతాయో అనే అనుమానం కలుగుతోంది. ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి నేరుగా కాంగ్రెస్ లో చేరిన ఆత్రం సుగుణపై అందరి దృష్టి కేంద్రీకృతమై ఉంది.

గతంలో ప్రగతి శీల ఉద్యమాల్లో, ఆదివాసీ ఉద్యమ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించిన ఆత్రం సుగుణకు ఆదివాసుల ఓట్లు దండిగా పడతాయని పార్టీ అధిష్టానం అంచనా వేస్తుంది. ఈ నియోజకవర్గం నుంచి గెలిచిన ఒకే ఒక కాంగ్రెస్ అభ్యర్థి వెడ్మబొజ్జు, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి సీతక్క పట్టుబట్టి ఆత్రం సుగుణ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయించారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావ దం సీఎం రేవంత్ రెడ్డి... ఇంద్రవెల్లి సభ విజయవంతం కావడం పార్టీలో ఉత్తేజాన్ని నింపింది. పైగా రాజకీయ ఉద్దండులైన మాజీ ఎమ్మెల్యేలు కోనేరు కోనప్ప, విఠల్ రెడ్డితోపాటు డీసీసీబీ ఛైర్మన్ అడ్డి బోజారెడ్డి, జడ్పీ ఛైర్మన్ కోనేరు కృష్ణారావుతో సహా ద్వితీయ శ్రేణి క్యాడర్ బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పి కాంగ్రెస్ లో చేరడం ఆత్రం సుగుణకు కలిసొచ్చే అంశంగా భావిస్తున్నారు. తొలిసారిగా కాంగ్రెస్ మహిళా అభ్యర్థిని పోటీలో దించడంతో మహిళల ఓట్లు పడతాయని ఆ పార్టీ నేతలు నమ్ముతున్నారు.

తొలిసారి లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు వ్యూహాత్మకంగా ఆదివాసులు ఓట్లపైనే భారం వేసుకుని ప్రచారం ముమ్మరం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి లంబాడాల మెజార్టీ ఓట్లు పడుతాయన్న ధీమాతో లంబాడ తండాల్లో ప్రచారం ముమ్మరం చేస్తూ మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. 2008లో కాంగ్రెస్ లో చేరిన ఆత్రం సక్కు అంతకు ముందు ఉపాధ్యాయుడిగానే పనిచేశారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన సక్కు 2014లో ఓటమి చవిచూశారు. 2018లో కాంగ్రెస్ నుంచి గెలిచి తర్వాత బీఆర్ఎస్ లో చేరిన ఆత్రం సక్కు గిరిజనులు, గిరిజనేతరుల ఓట్లపై భారం వేసుకుని ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. ముగ్గురు ఆదివాసీ అభ్యర్థుల మధ్య ఆసక్తికర పోరు నెలకొనగా, గెలుపు ఓటములను నిర్ణయించే గిరిజనేతరుల ఓట్లే ఇక్కడ కీలకంగా మారనున్నాయి. ఇదిలా ఉంటే ఆదిలాబాద్( నుంచి ప్రధాన పార్టీలు నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు ఆదివాసీలు కావడంతో మరోవైపు గిరిజనేతర్ల ఓట్లు గెలుపోటములపై కీలక ప్రభావం చూపనున్నాయి. గతంలో ఆదివాసులకు లంబాడీలకు అనేక పోరాటాలు జరిగాయి. ఈ సందర్భంలో లంబాడ ఓట్లు ఆదివాసులకు ఏ విధంగా అనుకూలిస్తాయో వేచి చూడాలి

# చెట్టు నుంచి నీళ్లు రావడం చూశారా?



ప్రకృతి ఎప్పటికప్పుడూ తన వైవిధ్యంతో మనుషులను మంత్రముగ్ధుల య్యేలా చేస్తూనే ఉంటుంది. కొన్నింటిని చూస్తే ప్రకృతిలో ఇంగ గొప్ప శక్తి ఉందా అని ఆశ్చర్యపోతుంటాం. అలాంటి ఓ విచిత్రమైన ఘటనే ఇక్కడ చోటు చేసుకుంది. వేసవి వచ్చిందంటే ఎందురయ్యే నీటి సమస్యకు ఆ అద్భుతం ఓ గొప్ప మార్గాన్ని అందించే ఆశాకిరణంలా కనిపిస్తోంది. ఇంతకీ ఏంటా అద్భుతం అంటే..

ఈ ఘటన మన ఆంధ్రప్రదేశ్‌లో అల్లూరి జిల్లాలోని రంపచోడవరం -కింటుకూరు అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది . ఏం జరిగిందంటే..భూమి మూడోంతుల నీరు ఉంటుందని విన్నాం. కానీ కొన్ని చోట్ల భూమ్మీద నీరు కనిపించకపోయినా..తవ్వగానే ఉబికి రావడం జరగుతుంది. మరొకొన్ని చోట్ల కొండల్లోంచి పుట్టుకురావడం వంటివి జరుగుతాయి. కానీ ఇక్కడ మాత్రం అత్యంత విభిన్నంగా చెట్టులోంచి నీరు వస్తోంది. అంది కూడా పంపు నుంచి లీకైనట్లుగా ధారాపాతంగా వస్తోంది. ఈ చెట్టుకి పూలు, కాయల తోపాటు నీళ్లు కూడా వస్తాయని అక్కడ స్థానికులు చెబుతున్నారు. ఆ చెట్టు పేరు నల్ల మద్ది చెల్లు. దీన్నుంచి నిరంతరాయంగా పంపు మాదిరిగా నీళ్లు ఫోర్స్‌గా వస్తాయి. అక్కడే ఇలాంటి చెట్లు వేలాదిగా ఉన్నాయి. ఈ చెట్టుకి నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం ఉంటుందట. ఆ విషయాన్ని ఫారెస్ట్ అధికారులు గుర్తించి అందుకు సంబంధించిన వీడియోని తీసి నెట్టింట షేర్ చేయండతో వైరల్‌గా మారింది. ఇంకెందుకు ఆలస్యం మీరు కూడా ఆ వింతైన దృశ్యాన్ని చూసేయండి.

# ఓటు జారీ గల్లంతైందే...

హైదరాబాద్: రాజకీయ పార్టీ బలంగా ఉంది అని చెప్పుకోవాలంటే అందరూ చూసే ఒకే ఒక్క పాయింట్ .. ఆ పార్టీకి ఎంత ఓటు షేర్ ఉంది అనే. ఈ ఓటు షేర్ అనేది రాజకీయ వ్యవహారిక భాషలో ఓటు బ్యాంక్ అని చెప్పుకోవచ్చు. పార్టీకి నిజాయితీగా ఓట్లు వేసే ఓటర్లు ఎంత ఎక్కువ మంది ఉంటే.. వారందర్నీ ఓటు బ్యాంక్ అనుకోవచ్చు. ఓటు బ్యాంక్ ఉన్న పార్టీకే విలువ ఉంటుంది. ఈ ఓటు బ్యాంక్ ను రాజకీయ పార్టీలు వివిధ పద్దతుల్లో క్రియేట్ చేసుకుంటూ ఉం?యి. కులం, మతం, ప్రాంతం , భావోద్వేగ అంసాల ఆధారంగా సృష్టించుకుంటాయి. ప్రస్తుతం అత్యధిక పార్టీల ఓటు బ్యాంక్ కులమే. ప్రస్తుతం దేశంలో అయినా రాష్ట్రాల్లో అయినా రాజకీయ పార్టీలు బలంగా ఉన్నాయంటే.. కులాల సపోర్టుతోనే. తెలుగుదేశం పార్టీకి కమ్మ, బీసీ వర్గాలు అండగా ఉంటూ వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి ముస్లిం, దళితులు, రెడ్డి వర్గం వారు సపోర్టు చేస్తున్నారు. ఏపీలో వైసీపీకి రెడ్డి, ముస్లిం, దళిత వర్గాల మద్దతు ఉంది. ఏపీలో జనసేన పార్టీ కీలకంగా మారిందంటే దానికి కారణం కాపు వర్గం మద్దతు ఉండబట్టే. ఆరు శాతం ఓట్లు ఆ పార్టీకి ఉన్నాయి. అదే ఆ పార్టీ ఓటు బ్యాంక్. అందుకే విలువ వచ్చింది. కేసీఆర్ కు ఈ ఓటు బ్యాంక్ రాజకీయాల సంగతి తెలియనిదేం కాదు. అందుకే ఆయన రాజకీయ పార్టీ పెట్టినప్పుడు కుల బలం చూసుకుంటే పరిమితంగా ఉంటామని..అంతే ప్రాంత భావనతో అయితే ఏకపక్ష విజయాలు వస్తాయి.. ప్రజలంతా ఓటు బ్యాంక్ అవుతారని అనుకున్నారు. అందుకే ప్రజల్లో నిగూఢంగా ఉన్నా తెలంగాణ వాదాన్ని అందుకున్నారు. ఒడిదుడుకులు అయినా ఆయన ముందుకు సాగారు. విజయంతం అయ్యారు. ఎన్నికల్లో ఆయన గెలిచిన ప్రతీ సారి తెలంగాణ సెంటిమెంటే విజయాస్త్రం. తెలంగాణ అంటే బీఆర్ఎస్ అన్నట్లుగా రాజకీయం సాగింది. అభ్యర్థి ఎవరన్నది చూసుకోలేదు..కారు గుర్తు ఉంటే చాలు ఓటేశారు. అంటే బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ .. తెలంగాణ సెంటిమెంట్ గుండె నిండా నింపుకున్నవారే. వారిలో సెంటిమెంట్ పెంచేందుకు కేసీఆర్ చేయగలిగినదంతా చేశారు. కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్ ఉన్న ప్రజలను ఓటు బ్యాంక్‌గా మార్చుకుని అనుకున్న విజయాలు సాధించారు. కానీ కులం, మతం లాగా.. ఈ తెలంగాణ సెంటిమెంట్ శాశ్వతం కాదు. అక్కడే కేసీఆర్ రాజకీయంగా తప్పటడుగు వేశారు. తెలంగాణ సాధనే లక్ష్యం అనుకున్న తర్వాత.. లక్ష్యం చేధించిన తర్వాత ఇక సెంటిమెంట్ ఉంటుందనుకోవడం అత్యాశే. అయితే కేసీఆర్ తనదైన రాజకీయంతో పదేళ్ల పాటు నెట్టుకు రాగలిగారు. ఈ పదేళ్లలో ఆయన తెలంగాణ సెంటిమెంట్ కు అతీతమైన ఓటు బ్యాంక్‌ను సృష్టించుకోవడంలో విఫలమయ్యారు. ఏ సామాజికవర్గాన్ని దగ్గర చేసుకోలేకపోయారు. కేసీఆర్ సొంత సామాజికవర్గం చాలా స్వల్పంగా ఉంటుంది.

గత అసెంబ్లీ ఎన్నికలను పరిశీలిస్తే.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, రెడ్డి వర్గాలు కాంగ్రెస్ వైపు నిలిచాయని అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ సెంటిమెంట్ లేకపోవడంతో బీఆర్ఎస్ ఘోర పరాజయాల్ని చవి చూసింది. రెడ్డి వర్గానికి కేసీఆర్ చాలా ప్రాధాన్యత ఇచ్చేవారు. ఆయన కేబినెట్‌లో ఆరుగురు రెడ్డి మంత్రులు ఉండేవారు. కానీ వారంతా సంప్రదాయకంగా కాంగ్రెస్ మద్దతుదారులు. సెంటిమెంట్ కారణంగా బీఆర్ఎస్‌కు మద్దతిచ్చారు. మళ్లీ కాంగ్రెస్ వైపు వెళ్లిపోయారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచిందేమీ లేదంటే.. వారు ఎంత దూరమయ్యారో అర్థం చేసుకోవచ్చు. చివరికి బీసీల్లోని ప్రధాన సామాజికవర్గాలను కూడా కేసీఆర్ కొన్ని కీలక నిర్ణయాలతో దూరం చేసుకున్నారు. ముదిరాజ్ లాంటి పెద్ద సామాజికవర్గానికి అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క టికెట్ కూడా ఇవ్వలేదు. పద్మశాలీలకు కూడా టికెట్లివ్వలేదు. పైగా గెలవలేరని అందుకే ఇవ్వలేదని మొహం మీదనే చెప్పారు. దాంతో 26.25 లక్షలున్న ముదిరాజుల ఓట్లలో అత్యధికం బీఆర్ఎస్ కు దూరమైంది. అలాగే 11.80 లక్షలున్న పద్మశాలీల్లో కూడా తమనుపై కేసీయార్ చిన్నచూపు చూశారని దూరమయ్యారు. ముదిరాజ్ నేత అయిన ఈటల రాజేందర్ ను కేసీయార్ కావాలనే అవమానించారనే అభిప్రాయం వాళ్లలో ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రాంతం తెలుగుదేశం పార్టీ బలంగా ఉండటానికి కారణం బీసీల మద్దతే. విప్లవాత్మక నిర్ణయాలు, బీసీ నేతలకు అవకాశాలు కల్పించడం ద్వారా ఆ పార్టీకి మద్దతుగా ఉండేలా చూసుకున్నారు. ఇప్పుడు ఆ పార్టీ ఉనికి లేకపోవడంతో బీసీ వర్గాలు ఇతర పార్టీల వైపు మళ్లాయి. వీరిని ఆకట్టుకోవడంలో కేసీఆర్ నిర్లక్ష్యాన్ని కాంగ్రెస్ అనుకూలంగా మల్చుకుంది. పై సామాజికవర్గాలు బలమైన మద్దతుదారుగా ఉండటం వల్లే 2004,2009 ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. రాష్ట్రవిభజన తర్వాత 2014, 2019 ఎన్నికల్లో పై సామాజికవర్గాలు బీఆర్ఎస్ కు మద్దతుగా ఉండటంతో వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. 2023 ఎన్నికల్లో కేసీయార్ స్వయంకృతం వల్ల మెజారిటి సామాజికవర్గాలు దూరమవ్వటంతో ఫలితం రివర్స్ అయింది. ఇప్పుడు కేసీఆర్ మళ్లీ బీసీలను ఆకట్టుకుని బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ గా మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అందుకనే 17 పార్లమెంటు సీట్లలో ఆరుసీట్లను బీసీలకే కేటాయించారు. జహీరాబాద్, నిజామాబాద్ నియోజకవర్గాలను మున్నూరుకాపులకు కేటాయించారు. చేవెళ్ళ సీటులో ముదిరాజ్ ను పోటీచేయిస్తున్నారు. సికింద్రాబాద్ టికెట్ ను గౌడ్ కు ఇచ్చారు. భువనగిరిలో గొల్ల కురుమ, హైదరాబాద్ సీటును యాదవ సామాజికవర్గానికి కేటాయించారు. అలాగే బీసీ వర్గాలతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించాలని అనుకుంటున్నారు. ముదిరాజ్ సామాజికవర్గంలోని పెద్దలతో భేటీ అవబోతున్నారు. అలాగే మున్నూరుకాపులు, యాదవులతోనూ సమావేశమయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే దూరమైన వర్గాలను దగ్గర చేసుకోవడం అంత తేలిక కాదు. సక్సెస్ అయితే మాత్రం బీఆర్ఎస్ ఉనికిపై వస్తున్న సందేహాలన్నీ పటాపంచలు అయిపోతాయి.

# బీజేపీకి పట్టు దొరకదు

**- వంద సార్లు పోటీ చేసినా తమిళనాడులో ఆ పార్టీ డ్రామా పని చేయదు**

**- ప్రధానికి ఎన్నికల్లో ఓటమి భయం : సీఎం స్టాలిన్**

చెన్నై : బీజేపీ, ప్రధాని మోడీ టార్గెట్‌గా తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కె స్టాలిన్ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ఎన్నికల్లో వంద సార్లు పోటీ చేసినా.. వారికి ఇక్కడ పట్టు దొరకదని చెప్పారు. "ఈ ఎన్నికలే కాదు.. వంద ఎన్నికలు వచ్చినా, మీ(మోడీ, బీజేపీ) డ్రామా తమిళనాడులో పని చేయదు" అని కృష్ణగిరిలో జరిగిన ఒక బహిరంగ సభలో సీఎం అన్నారు. తమిళనాడులో ప్రశాంతంగా జీవిస్తున్న ప్రజలను మతం, కులం పేరుతో విభజించాలని చూస్తున్న పార్టీ బీజేపీ మాత్రమేనని ఆరోపించారు. ఎన్నికల్లో ఓడిపోతామన్న భయం మోడీకి పట్టుకున్నదనీ, వారిపై భారతీయులందరూ ఆగ్రహంతో ఉన్నారని స్టాలిన్ అన్నారు. "ఎన్నికల్లో ఈసీ, సీబీఐ, ఐటీలను మోడీ ఉపయోగిస్తున్నారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయాన్ని ఇది చూపెడుతున్నది. మోడీపై భారతీయులందరిలో కోపం ఉన్నది. అందుకే ఆర్థిక మంత్రి వంటి ఆ పార్టీ సీనియర్ నాయకులు భయంలో ఉండి, ఎన్నికల్లో పోటీ చేయటం లేదు. బీజేపీ కనీసం నోటాకు తక్కువ కాకుండా ఉండాలి. అందుకే వారు జయలలిత, ఎంజీఆర్‌ను పొగుడుతున్నారు. జయలలిత బతికి ఉన్నపుడు మోడీ ఆమెను విమర్శించారు. జయలలిత ప్రభుత్వం అవినీతిమయమన్నారు. ఆ మాటలను ఆయన మరిచిపోయారా" అని స్టాలిన్ ప్రశ్నించారు. మహిళా రెజ్లర్ల నిరసనలు, మణిపూర్‌లో మహిళలు ఎదుర్కొన్న వేధింపుల విషయంలో కేంద్రం 'నారీ శక్తి' ట్యాగ్‌లైన్‌కు భిన్నంగా మోడీ తీరు ఉన్నదని అన్నారు.

# కాసులు కురిపిస్తున్న పెనాల్టీలు

ముంబై: దూర ప్రయాణం చేయాలంటే చాలామంది నేటికీ రైళ్లకే ఓటు వేస్తారు. రైల్వే శాఖ కూడా అధునాతన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొచ్చింది కాబట్టి చాలామంది అందులోనే వెళ్ళడానికి సుముఖత వ్యక్తం చేస్తారు. ఇక ఇటీవల వందే భారత్ రైళ్లను రైల్వే శాఖ అందుబాటులోకి తీసుకురావడంతో చాలామంది దూర ప్రయాణాలకు వాటికే ఓటు వేస్తున్నారు.

అయితే ఈ ప్రయాణాలకు సంబంధించి కొంతమంది టికెట్లు కొనుగోలు చేయరు. టీసీలకు దొరకకుండా బోగీల వెంట బోగీలు మారుతుంటారు. వీరిని అన్నిసార్లు పట్టుకోవడం కుదరకపోయినప్పటికీ..

కొన్నిసార్లు మాత్రం టీసీలు పట్టుకుంటారు. అపరాధ రుసుం విధిస్తారు. ముక్కు పిండి ఫైన్ వసూలు చేస్తారు. కొన్నిసార్లు జైలు శిక్ష కూడా విధిస్తారు. అయినప్పటికీ కొంతమంది టికెట్ లేకుండానే రైలు ప్రయాణం సాగిస్తారు. వాస్తవానికి మన రైల్వే వ్యవస్థ ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్దది. రోజుకు లక్షల్లోనే ప్రయాణికులు రైళ్ల ద్వారా ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారు. రైల్వే చార్జీలు కూడా సామాన్లకు అందుబాటులోనే ఉంటాయి. అయితే ఈ రైళ్లల్లో కొన్ని నిబంధనలు ఉంటాయి. వాటిని ఉల్లంఘిస్తే రైల్వే శాఖ కేసులు పెడుతుంది. జరిమానాలు విధిస్తుంది. అయితే ఈ రైళ్లల్లో ప్రయాణించేవాళ్లు కచ్చితంగా టికెట్ కొనుగోలు చేయాలి. టికెట్ లేకుండా ప్రయాణం చేస్తే రైల్వే శాఖ ఊరుకోదు. టికెట్ లేకుండా ప్రయాణం చేసినట్టు దొరికిపోతే అపరాధ రుసుం విధిస్తుంది.

ఇలా ప్రయాణికుల నుంచి ఒక సంవత్సరంలో రైల్వే శాఖ 173.89 కోట్లు జరిమానాగా వసూలు చేసింది. పశ్చిమ రైల్వే విభాగం ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వరకు పలు రైళ్లల్లో టీసీ ల ద్వారా చెకింగ్ నిర్వహించింది. ఇలా చేయగా రైల్వే శాఖకు 173.89 కోట్లు వసూలయ్యాయి. ఇందులో ముంబై ప్రాంతం నుంచే 46.90 కోట్లు ఫైన్ రూపంలో వచ్చాయి. ఇక గత మార్చి నెలలో 16.77 కోట్ల పెనాల్టీని రైల్వే శాఖ వసూలు చేసింది.. ఏసీ బోగీల్లో అనధికార ప్రయాణాలను నిలిపి వేసేందుకు రైల్వే అధికారులు చెకింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు రావడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. గత ఏడాది ఏప్రిల్ నెల నుంచి ఈ ఏడాది మార్చి వరకు సుమారు 60 వేల మంది ప్రయాణికులు టికెట్ లేకుండా ప్రయాణం చేసినట్టు గుర్తించారు.

వారి నుంచి జరిమానా వసూలు చేశారు. ఇంకా కొంతమందిని జైళ్లకు కూడా పంపించారు. అయితే గత ఏడాదితో పోలిస్తే.. ఈ ఏడాది మార్చి వరకు రైల్వే అధికారుల చెకింగ్ లో 25% కంటే ఎక్కువ మంది ప్రయాణికులు టికెట్ లేకుండా రైళ్లల్లో ప్రయాణించారు. అధికారులు ఆ స్థాయిలో తనిఖీలు చేస్తున్నప్పటికీ అనధికార ప్రయాణాలు చేసే వారి సంఖ్య తగ్గడం లేదన్నమాట.

# బెంగళూరులో మూతపడిన వ్యాపారాలు

బెంగళూరు: బెంగలూరులో నీటి ఎద్దడి మరింత తీవ్ర రూపం దాల్చింది. కర్ణాటక రాజధాని అయిన బెంగలూరులో నీటి కష్టాలు తప్పడం లేదు. తాగునీటి కొరత మొత్తం బెంగళూరు బిజినెస్ వ్యవస్థనే సమూలంగా మార్చేసింది. అనేక చిరు హోటళ్లు ఇప్పటికే నీటి కొరతతో మూత బడ్డాయి. పెద్ద పెద్ద హోటల్స్ లో టాయ్‌లెట్ కు వెళ్లాలన్నా టోకెన్ సిస్టమ్ పెడుతుండటం విశేషం. నీటి సమస్య తీవ్రతకు ఇంతకంటే ఉదాహరణ ఏం చెప్పాలి? అని అంటున్నారు బెంగళూరు వాసులు.

ఇప్పటికే బెంగళూరు నగరంలో చాలా మంది తమ సొంతూళ్లకు బయలుదేరి వెళ్లారు. ఉన్నవాళ్లలో కొందరు నీళ్లను ఆచి తూచి ఖర్చు చేస్తున్నారంటే అతిశయోక్తి కాదు. చేతులు కడుక్కోవడానికి కూడా నీళ్లు ఉపయోగించడం లేదు. పేపర్లతో తుడుచుకుంటూ మమ అనిపించేటంత నీటి సమస్య ఉంది. కొన్ని పెద్ద పెద్ద హోటళ్లలో సాంబారు, రసం వంటి వాటిని మెనూలో ఉంచడం లేదు. మెనూలో సాంబారు వడ, రసం ఇడ్లీలతో పాటు భోజనంలో సాంబారు లేకుండా చట్నీతోనే కానిచ్చేలా ఏర్పాటు చేస్తున్నారు. మెనూను చూసి కస్టమర్లు కూడా సాంబారు అడిగితే నీటి ఎద్దడి అంటూ నేరుగానే చెబుతున్నారు. ప్రస్తుతం బెంగలూరులో పది రోజులకు ఒకసారి నీటి సరఫరాను బెంగళూరు మహా నగరపాలిక సంస్థ చేపడుతుంది. అందుకే ప్రతి నీటి బొట్టును కూడా గొంతు తడపుకోవడానికే వినియోగిస్తున్నారు. ప్రతి రోజూ స్నానాలు చేయడం కూడా కొందరు మానేశారు. శరీరం నుంచి దుర్గంధం రాకుండా సెంట్లు, స్ప్రేలను వాడుతున్నారని ఒక టెక్కీ చెబుతుండటం విశేషం.

నీటిని నిల్వ చేసుకుంటే బెంగళూరు కార్పొరేషన్ అధికారులు కేసులు నమోదు చేస్తున్నారు. నగరంలో బోర్లన్నీ ఎండి పోవడంతో సమస్య మరింత తీవ్రమయింది. రాజకీయ నేతల ఇళ్లకు మాత్రం రోజూ నీటి సరఫరా అవుతుండటాన్ని ప్రజలు నిలదీసిన ఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ఇక బెంగలూరులో ప్రస్తుతం నీటి ఎద్దడి నెలకొన్న కారణంగా భవనాల నిర్మాణాలను నిలిపేయాలని ఆపేశారు. వాటర్ బాటిల్స్ కూడా రేట్లను వ్యాపారులు పెంచేశారు. నీటి ఛార్జీలను కూడా పెంచడంతో కొనుగోలు చేసే శక్తి ఉన్న వారు మాత్రమే వాటిని ఇంటికి తెచ్చుకుంటున్నారు బెంగళూరులో బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ పనులు నిలిచిపోవడంతో కూలీలు అనేక మంది తమ సొంతూళ్లకు ఇప్పటికే బయలుదేరి వెళ్లారు.

దీంతో చిరు వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారు. గత నెల రోజుల నుంచి బెంగలూరులో వ్యాపారాలు జరగక అనేక మంది తోపుడు బండ్లను మూసివేసుకున్నారు. ఖరీదైన హోటల్స్ మాత్రమే తెరిచి ఉంచాయి. పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే మెస్ ల వద్ద కూడా క్లోజ్ అనే బోర్డులు దర్శనమిస్తుండటంతో అనేక మంది తక్కువ ధరకు ఆహారం దొరకక ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా బ్రహ్మచారులు ఈ ఇబ్బంది నుంచి బయట పడేందుకు చేతికి వంటపని చెబుతున్నారు.

## సమస్యల పరిష్కారానికే వార్డుల సందర్శన



### -మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రి రమా సురేష్ రెడ్డి

మంథని: మంథని మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికే వార్డుల సందర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రి రమా సురేష్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మంథని మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డు హనుమాన్ నగర్ లో మున్సిపల్ చైర్మన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి సందర్శించి కాలనీలోని నెలకొన్న పలు సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలలో ముఖ్యంగా మంచినీటి సరఫరా, డ్రైనేజీ, రోడ్లకు సంబంధించిన సమస్యలనూ స్థానిక ప్రజలు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఉన్న సమస్యలను తెలుసుకోవడానికే వార్డుల సందర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని వీలైనంత తొందరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. తాగునీటికి సంబంధించినటువంటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటున్నామని అలాగే పారిశుధ్యం కి సంబంధించి కూడా పూర్తిస్థాయిలో తమ సిబ్బందిని ఉపయోగించుకొని కాలనీలను శుభ్రంగా ఉంచే విధంగా కృషి చేస్తున్నమని రానున్న రోజుల్లో మంథని మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు. మంత్రి శ్రీధర్ బాబు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో సామాన్య ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చిన తమ పాలకవర్గం నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కాలనీ వాసులతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీవి లంగ మాటలు

కాంగ్రెస్ మీడియా కమిటీ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి

హైదరాబాద్: పది ఏండ్ల బీజేపీ పాలనలో దేశంలో పేదలు ఇబ్బంది పడుతున్నారని అన్ని సర్వేలు చెప్తున్నాయని కాంగ్రెస్ మీడియా కమిటీ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు అయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు రేషన్ కార్డులు ఇచ్చింది. బీజేపీ ఇప్పటి వరకు ఒక్క రేషన్ కార్డు పెంచలేదు. వృద్ధులకు, వితంతవులకు ఒక్క పైసా కూడా పెన్షన్ పెంచలేదు. ధరలను నియంత్రిస్తాం, అవినీతిని నిర్మూలిస్తాం అన్నారు,నల్లధనాన్నివాళ్లే దోచుకున్నారు. ఏడాదికి కోట్ల ఉద్యోగాలు ఇస్తా అన్నారు,ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. బిజేపీకి ఇంకా మేనిఫెస్టో నే లేదు. కాంగ్రెస్ మేనిఫెస్టో ని విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోకు ప్రజల్లో విశేష స్పందన లభిస్తోంది. బీజేపీవి అన్ని లంగా మాటలని అన్నారు. బిజేపీ కుట్రలన్ని తేట తెల్లమ్ చేస్తుంది కాంగ్రెస్ పార్టీ. విభజన చట్టంలో పొందు పరిచిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గుజరాత్ తీసుకెళ్లి పోతే. బీజేపీ నాయకులు ఒక్కరు మాట్లాడలేదు. ఎయిమ్స్ లో750 పడకలు ఉండాలి, కానీ 135 మాత్రమే ఉన్నవి. బీజేపీ తెలంగాణకు ఏమి చేశారని ప్రజలు ఓట్లు వెయ్యాలి. మోడీ మూడు నల్ల చట్టాలు తెచ్చి 750 మంది రైతులకు చావుకు కారణమైందని అన్నారు. 180 ప్రభుత్వ రంగ సంస్థలను కాంగ్రెస్ కట్టింది. మోడీ సొంత రాష్ట్రంలో బీజేపీ నాయకుల ప్రచారాన్ని ప్రజలు అడ్డుకుంటున్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఏమి చేసిందని నిలదీయండి. బీజేపీ మాయమాటలను,మోసాలను ప్రజలు నమ్మరు. బీజేపీ హయాంలో యువత మాదకద్రవ్యాల కు,జూదాలకు అలవాటు పడ్డారని అన్నారు.

## దుమ్మురేపిన బిర్యానీల ఆర్డర్లు

హైదరాబాద్,: బిర్యానీ దేశ వ్యాప్తంగా ఫేమస్. ప్రాంతాలను బట్టి అక్కడి సంప్రదాయ వెరైటీ రెసిపీలు ఉండొచ్చు. కానీ, బిర్యానీ మాత్రం ప్రాంతాలతో సంబంధం లేకుండా ఆల్ టైం అందరి ఫేవరేట్ డిష్ గా కొనసాగుతోంది. చికెన్ బిర్యానీ, మటన్ బిర్యానీలకు ఉండే డిమాండ్ గురించి అయితే ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇక రంజాన్ మాసం వంటి సమయాల్లో ఆ బిర్యానీలకు ఉండే డిమాండ్ అమాంతం పెరిగిపోతుంటుంది. ప్రతి సంవత్సరం ఇదే జరుగుతుంది. ఈసారి కూడా బిర్యానీలను జనం ఎంతగా ఇష్టపడ్డారో తెలిపే డేటాను ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ విడుదల చేసింది.మామూలు రోజులతో పోల్చితే రంజాన్ మాసంలో బిర్యానీల ఆర్డర్ లు దాదాపు 15 శాతం పెరిగినట్లుగా స్విగ్గీ సంస్థ ప్రకటించింది. మార్చి 12 నుంచి ఏప్రిల్ 8 వరకూ దేశ వ్యాప్తంగా వచ్చిన బిర్యానీ ఆర్డర్ ల డేటాను స్విగ్గీ తాజాగా ప్రకటించింది. మరోవైపు, రంజాన్ మాసంలో సాంప్రదాయ వంటకాలైన హలీమ్, సమోసా లాంటి ఆర్డర్లు కూడా భారీగానే ఉన్నాయని ఆ డేటా వెల్లడించింది. దేశ వ్యాప్తంగా బిర్యానీ ఆర్డర్లలో హైదరాబాద్ టాప్ ప్లేస్ లో ఉండగా.. 5.3 లక్షల ప్లేట్ల హలీమ్ ఆర్డర్లు ఇక్కడి నుంచి వచ్చాయని స్విగ్గీ ఓ ప్రకటనలో తెలిపింది.స్విగ్గీ ప్రకటించిన వివరాల ప్రకారం.. రంజాన్ నెలలో సాయంత్రం 5.30 నుంచి 7 గంటల మధ్య ఇఫ్తార్ ఆర్డర్లు 34 శాతం పెరిగాయి. దేశ వ్యాప్తంగా రంజాన్ నెలలో సాంప్రదాయ వంటకాల ఆర్డర్లు చెప్పుకోదగ్గరీతిలో పెరిగాయి. ఫిర్ని వంటకం ఆర్డర్లు ఏకంగా 80.97 శాతం పెరిగాయి. మాల్పువా ఆర్డర్లు 79.09 శాతం, ఫాలూదా 57.93 శాతం, ఖర్జూరాలు 48.40 శాతం పెరిగాయి. రంజాన్ పండుగ ఈ నెల రోజుల్లో దేశవ్యాప్తంగా ఏకంగా 60 లక్షల పేట్ల బిర్యానీ ఆర్డర్లను తాము డెలివరీ చేసినట్లు స్విగ్గీ తెలిపింది. మిగతా నెలలతో పోలిస్తే రంజాన్ నెలలో బిర్యానీ ఆర్డర్లు 15 శాతం పెరిగాయని పేర్కొంది. ఇఫ్తార్ సమయంలో చేసుకొనే ఆర్డర్‌లలో చికెన్ బిర్యానీ, మటన్ హలీమ్, సమోసా, ఫలుదా, ఖీర్‌లు టాప్ ప్లేస్‌లో ఉన్నట్లు చెప్పింది.

# ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు

### -ప్రజాభిమానాన్ని చూరగోన్న మహానేత

ప్రజాభిమానాన్ని చూరగోన్న మహానేత,ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు. ఈయన మార్చి 2, 1935న అప్పటి కరీంనగర్ జిల్లా మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం ధన్వాడ గ్రామంలో (ప్రస్తుతం భూపాలపల్లి జిల్లా) జన్మించారు. న్యాయవిద్య అభ్యసించిన శ్రీపాదరావు ప్రారంభంలో పంచాయతి కార్యాలయంలో క్రిందిస్థాయి ఉద్యోగిగా జీవనం ఆరంభించి, రాజకీయాలలో ప్రవేశించి సర్పంచిగా, సమితి అధ్యక్షుడిగా, భూ తనఖా బ్యాంకు చైర్మెన్‌గా, మూడుసార్లు మంథని శాసనసభ్యుడిగా, శాసనసభ స్పీకరుగా అంచెలంచెలుగా ఎదిగారు.1935 సంవత్సరమలో మార్చి 2 న కాటారం మండల ధన్వాడ గ్రామానికి చెందినా మౌళి పటేల్ రాధాకిష్టయ్య, కమలా బాయి దంపతులకు జన్మించాడు. అమ్మమ్మ వారు నివాసముండే నాగపూర్ లో పుట్టిన అయన ప్రాథమికవిద్య ధన్వాడ గ్రామంలో చేసి, ఎస్ ఎస్ సి వరకు మంథనిలోని బావ సువర్ణ చంటయ్య ఇంట్లో ఉండి పూర్తిచేశాడు. ఇంటర్, డిగ్రీ హైదరాబాద్ లో చేసిన తరువాత ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతి ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం కొన్ని రోజులు చేశారు. ఆ తరువాత నాగపూర్ లో న్యాయవాదిగా ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో ఎల్. ఎల్. బి. పూర్తి చేసి ప్రాక్టీసు పెట్టారు. తండ్రి మరణాంతరం స్వంత ఊరికి వచ్చిన శ్రీపాద వ్యవసాయమే వృత్తిగా చేసుకొని, గ్రామంలోనే ఉన్నాడు. కొన్ని రోజుల తరువాత స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామం నుండి సర్పంచ్ గా పోటీ చేయాలని ప్రజలు ఒత్తిడిచేశారు. నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న శ్రీపాద రాజకీయాల్లోకి అడుగిడాలని స్నేహితులు, హితులు ప్రోత్సాహించారు. ఆ దిశగా అడుగులు వేస్తూ పోటి చేసి మొదటిసారి సర్పంచ్ గా ఎన్నుకోబడ్డారు. వరుసగా మరో మారు ఆయనకే ప్రజలు మద్దతు పలకడంతో రెండవ సారి ఎన్నికయ్యారు. మహాదేవపూర్ సమితి అధ్యక్షునిగా ఎన్నికైన తరువాత ఎల్ ఎం బి ఛైర్మన్ పదవికి మంథని నుండి గెలిచాడు. ఆయన రాజకీయ ఎదుగుదలకు ఎల్ ఎం బి బ్యాంకు ఛైర్మన్ ఎన్నిక ఎంతో సహకరించింది. దీంతో పూర్తిగా నియోజకవర్గానికే ఆయన సుపరిచితమైనాడు. పదవివస్తే ముఖంచాటు చేసుకునే నాయకులకు భిన్నంగా అయన ప్రజల మధ్యనే ఉంటూ, వారి కష్ట, నష్టాలలో పాలు పంచుకొని ప్రజానాయకునిగా ఎదిగాడు.1984 ఎన్నికల్లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ నుండి ఏమ్మెల్లెగా పోటి చేసే అవకాశం లభించింది. అప్పుడే పురుడు పోసుకున్న తెలుగు దేశం పార్టీ ప్రభావం, ఎన్టిఆర్ ప్రభంజనం ముందు శ్రీపాదరావు విజయం సాదించగలుగుతాడా అనే అంశం పై స్వపార్టీ, విపక్షాలలో చర్చ జరిగింది. తెలుగుదేశం, సంజయ్ విచార మంచ్ మధ్య ఎన్నికల ఒప్పందం కారణంగా మంథని శాసనసభ నియోజకవర్గం నుండి పోటిగా విచార మంచ్ నుండి చంద్రుపట్ల రాజి రెడ్డి దిగారు. వీరిద్దరి మధ్య గట్టి పోటి నెలకొనగా చివరకు శ్రీపాదరావు విజయం సాధించారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో మూడు సార్లు శాసన సభ్యులుగాఎన్నికైన ఆయనకు శాసనసభ స్పీకర్ గా అన్ని పార్టీల మద్దతుతో పదవి నదిష్టించారు. ఆ పదవికి వన్నె తెచ్చారని ఎంతోమంది ప్రముఖులు, రాజకీయా విశ్లేసకులతో ప్రశంశలు పొందారు. ఒకవైపు స్పీకర్ పదవి బాధ్యతతో నిర్వహిస్తునే మరోవైపు తన స్వంత నియోజకవర్గ ప్రజలను మాత్రం మరిచిపోకుండా, మరింత దగ్గరయ్యారు. విమర్శలకు వెరవకుండా, పొగడ్తలను లెక్క చేయకుండా, అభివ్రుదిపై దృష్టి సారిస్తూ ముందుకు కదిలారు. 1994 ఎన్నికల ముందు నక్సల్స్, పోలీసుల మధ్య జరిగిన ప్రత్యేక్ష పోరు తీవ్రంగా ప్రభావం చూపింది. తీవ్రఉద్రిక్త పరిస్థితుల్లో ఎన్నికలు ముగిశాయి. ఈ ఎన్నికల్లో శ్రీపాదరావు పరాజయం పాలయ్యాడు. అయిన ఓటమి పాలయిన ప్రజలకు మాత్రం దూరం కాలేదు. వారి మధ్య లోనే ఉంటూ వారికి తన శక్తి మేరకు సేవ చేస్తూనే ఉంటూ వచ్చాడు. పాలకపక్షం, ప్రాతినిధ్యం వహిస్తున్న అప్పటి శాసన సభ్యులు రామ్ రెడ్డి పై కనీసం పల్లెత్తు మాట, విమర్శ కూడా చేయకుండా హుందాగా వ్యవహరించి, తన ప్రజాభిమాన్ని మరింత చూరగొన్నారు.ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులను పట్టించుకునే పరిస్థితుల్లోనే ఆయనను మృత్యువు నక్సల్స్ రూపంలో కబళించింది. 1999 ఏప్రిల్ 13 న మహాదేవపూర్ మండలం అన్నారంకు తన అనుచర వర్గంతో వెళ్లివస్తున్న క్రమంలో మార్గ మధ్యంలోని అడవుల్లో ఆయన వాహనాన్ని నక్సల్స్ ఆపివేసి, ఆయనతో మాట్లాడాలని చెప్పి లోపలి తీసుకెళ్ళి కరుకు తుపాకి తూటాలతో విగత జీవున్ని చేశారు. ఈ సంఘటన రాష్ట్రాన్ని కుదిపివేసింది. ఎన్నడు అపకారాన్ని తలపెట్టని నాయకుణ్ణి నిష్కారణంగా హతమార్చిన నక్సల్స్ పై విమర్శలు గుప్పు మన్నాయి. రాజకీయంగా అనిశ్చిత పరిస్థితి నెలకొంది. ప్రజల కోసం తుపాకులు పట్టినట్లు చెప్పుకొనే నక్సల్స్ ఇలాంటి దుశ్చర్యకు పాల్పడడం ప్రతి ఒక్కరు ప్రత్యేక్షంగా విమర్శించారు. అప్పటి రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సైతం హుటాహుటిన మర్తురీలో ఉన్న మృత దేహాన్ని చూసేందుకు తరలివచ్చారు. నక్సల్స్ కు వెతిరేఖంగా నినాదాలు చీస్తూ, కన్నీటి పర్యంతమై అయన అంత్య క్రియల్లో పాల్గొన్నారు. అయన మరణించిన ఇప్పటికి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడు.

# టూరిస్ట్ అభ్యర్థిని కాదు స్థానిక సేవకుడిని

### కార్మిక కుటుంబానికి చెందిన నేతను ఆదరించి అభిమానిస్తే ప్రజల కష్టాల్లో సేవకుడి నవ్వుతా

### పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



పెద్దపల్లి: టూరిస్ట్ అభ్యర్థిని కాదని స్థానిక ప్రజల సేవకుడిని అని పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్లను కలిసి స్థానికంగా వున్న వ్యాపార సముదాయాలను కలియ తిరిగి బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు.

అనంతరం మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గం నుండి తనను భారాస అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావు ఎంపీ అభ్యర్థిగా అవకాశాన్ని కల్పించారని గతంలో తాను ఎమ్మెల్యేగా మంత్రిగా ప్రజలకు అనేక సేవలందించానని ఈ ప్రాంత కుమ్మరి కుంట వాసుడనని ఉద్యోగరీత్యా గోదావరిఖనిలో పుట్టి పెరిగానని ఇక్కడి సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉందని గతంలో మంత్రిగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని తాను టూరిస్ట్ అభ్యర్థిని కాదని స్థానిక అభ్యర్థిని ప్రజల కష్టాల్లో భాగస్వామ్యమై వారి బాగోగులు చూసుకుని అప్పుడుగా నిలిచి సేవలందిస్తానని అన్నారు. ఇక్కడ పోటీ చేసే అభ్యర్థి అపర కుబేరులని తాను కార్మిక కుటుంబానికి చెందిన వాడనని ప్రజలు తమతో ఉండే నాయకుడిని ఆదరించి అభిమానించాలని వేడుకొన్నారు వచ్చిపోయే వారితో సమస్యలు పరిష్కారం కావని స్థానికంగా ఉండి ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారమే లక్ష్యంగా పనిచేసే వ్యక్తిగా తాను ముందు ఉంటానని అన్నారు. అనంతరం వాకర్లను కలిసి పేరుపేరునా పలకరిస్తూ ఓట్లను ఉద్యమ నేత మాజీ ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావు గతంలో చేపట్టిన అభివృద్ధి ప్రజలందరికీ తెలుసునని ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులపై ఆలోచన చేయాలని గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రస్తుతం పూర్తిగా విస్మరించారని తిరిగి బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందాలంటే బారస అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు అనంతరం స్థానిక కూరగాయల మార్కెట్ తో పాటు పట్టణంలోని పాలు కాలనీలలో ప్రచారం నిర్వహించి రానున్న పార్లమెంటు ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, మండల పార్టీ అధ్యక్షులు పురం ప్రేమ్ చందర్ రావు,సింగిల్ విండో చైర్మన్ లు జూపల్లి సందీప్ రావు, మహిపాల్ రెడ్డి, మోహన్ రావు ,మహిళా నాయకురాలు దాసరి ఉష,మాజీ రైతు జిల్లా కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి ఐల రమేష్,మాజీ మార్కెట్ ఛైర్మెన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్,రైతు సమితి మండల కో ఆర్డినేటర్ బోయిని రాజమల్లయ్య, యూత్ అధ్యక్షులు గుడుగుల సతీష్,సీనియర్ నాయకులు సూర శ్యామ్, తిప్పారపు దయాకర్,ములుగూరి అంజయ్యగౌడ్,దీకొండ భూమేష్ ,తాళ్లపల్లి మనోజ్ గౌడ్,మైలారం నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, ఫకీర్ యాదవ్, కొయ్యడ అరుణ్,అన్నేడి మహిపాల్ రెడ్డి ,గౌరవ కౌన్సిలర్ లు గుర్రాల శ్రీనివాస్, బాబు రావు, కూకట్ల గోపి, రెవెల్లి తిరుపతి, గొట్టం మహేష్,పసేడ్ల సంపత్,సీనియర్ నాయకులు బోయిని ముత్యాలు, గెల్లు శ్రీనివాస్,అమ్ముల భూమయ్య, సర్వర్, సురేందర్ రెడ్డి, వహీద్,పెగడ పర్శరాములు,రఫీక్, కనవేన సతీష్,బండి సంపత్, నిశాంత్ రెడ్డి, రాంచంద్రారెడ్డి ,గెల్లు మహేందర్,నరేందర్, విజయ్, బైరగోని ప్రభాకర్, ఎల్లారావు, ఏకశీల శ్రీనివాస్, గందే మల్లిఖార్జున్, రాజేందర్,ఎంపీటీసీ శీలం శంకర్,మాజీ సర్పంచ్ లు మోరపల్లి మోహన్ రెడ్డి,శ్రావణ్, తిరుపతి, వెంకటేష్, నాయకులు గట్టు శ్రీనివాస్,ఒజ్జ శ్రీనివాస్, అంజయ్య,ఎరుకొండ రమేష్, తిరుపతి లతోపాటు పెద్ద సంఖ్యలో బారాస పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

# పెద్దపల్లి బీజేపీ క్యాండెట్ ఛేంజ్..?

కరీంనగర్: తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి ప్రచారం మొదలు పెట్టిన బీజేపీ ఈసారి 10 నుంచి 12 స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ప్రచారం మొదలు పెట్టింది. అభ్యర్థులు తమ నియోజకవర్గాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఏప్రిల్ 20 తర్వాత జాతీయ నాయకులు కూడా ప్రచారానికి వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు కమలనాథులు. ఈ తరుణంలో బీజేపీ టికెట్లు ప్రకటించిన అభ్యర్థుల్లో కోవర్ట్‌ను గుర్తించింది. ఎంతో నమ్మకంతో పార్టీ టికెట్ ఇస్తే.. ప్రచారం చేయకుండా మిన్నకున్న అభ్యర్థిని మార్చాలని బీజేపీ అధిష్టానం భావిస్తోంది.పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా ఇటీవలే కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన గోమాస శ్రీనివాస్‌ను ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర సమితిలో రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన గోమాస శ్రీనివాస్ తర్వాత టీడీపీలో, బీఎస్పీలో పనిచేశారు. మొన్నటి వరకు కాంగ్రెస్‌లో ఉన్నారు. కాంగ్రెస్ ఎంపీ టికెట్ గడ్డం వంశీకి ఇస్తుందని తెలియడంతో బీజేపీలో చేరారు. వెంటనే బీజేపీ అధిష్టానం కూడా నమ్మకంతో టికెట్ ఇచ్చింది.బీజేపీ టికెట్ ప్రకటించి దాదాపు 20 రోజులు దాటింది. చాలా మంది టికెట్ ప్రకటించక ముందునుంచే తమ నియోజకవర్గాల్లో ప్రచారం మొదలు పెట్టారు. అయితే పెద్దపల్లి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ మాత్రం టికెట్ ఇచ్చినా పెద్దగా ప్రచారం చేయడం లేదు. మొక్కుబడిగా చిన్నచిన్న సమావేశాలకే పరిమితమవుతున్నారు. దీంతో బీజేపీ అధిష్టానం గోమాస తీరుపై దృష్టిపెట్టింది.గోమాస శ్రీనివాస్ 2009 నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. 2009లో టీఆర్ఎస్ టికెట్‌పై పెద్దపల్లి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. తర్వాత 2014లో టీడీపీ టికెట్‌పై పోటీ చేశారు. తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. చెన్నూర్ ఎమ్మెల్యేగా కూడా పోటీచేశారు. అయితే ఆయన ఎన్నికల్లో ప్యాకేజీ కోసమే పోటీ చేస్తారన్న ఆరోపణలు ఉన్నాయి. పార్టీల నుంచి టికెట్ తెచ్చుకుని తర్వాత ప్రత్యర్థుల నుంచి ప్యాకేజీ తీసుకుంటారని గతంలో ఆరోపణలు వచ్చాయి. గతంలో బీజేపీ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వగా, ఆయన గడ్డం వివేక్ నుంచి ప్యాకేజీ తీసుకుని ఆయన గెలుపునకు సహకరించినట్లు ప్రచారం జరిగింది. ఇందుకు కాలు జారి పడినట్లు సాకు చూపారని సమాచారం. ఈ నేపథ్యంలో ఆయన బ్యాక్‌గ్రౌండ్ తెలుసుకోకుండా హడావుడిగా ఎంపీ టికెట్ ఇచ్చిన బీజేపీ ఇప్పుడు పునరాలోచనలో పడింది.గోమాస తీరుపై అనుమానంతో ఉన్న బీజేపీ ఇప్పుడు మరో అభ్యర్థి కోసం వేట సాగిస్తోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ నుంచి ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన సిట్టింగ్ ఎంపీ వెంకటేశ్ నేత కాషాయ నేతలకు టచ్‌లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ టికెట్ వస్తుందన్న ఆశతో బీఆర్ఎస్ నుంచి హస్తం తీర్థం పుచ్చుకున్న వెంకటేశ్ నేతకు కాంగ్రెస్ పార్టీ హ్యాండ్ ఇచ్చింది. దీంతో ఆయన పార్టీతో అంటీ ముట?టనట్లు ఉంటున్నారు. ఈ క్రమంలో బీజేపీతో టచ్‌లోకి వెళ్లారు. కమలం నేతలు కూడా అభ?యర్థిని మార్చే ఆలోచనలో ఉండడంతో వెంకటేశ్ నేతను పార్టీలో చేర్చుకుని టికెట్ ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు చకచకా మార్పులు జరుగుతున్నట్లు సమాచారం

# పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు...

### పార్లమెంటు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి

నాగర్ కర్నూల్: అచ్చంపేట నియోజకవర్గం పదర మండలం మద్దిమడుగు పుణ్యక్షేత్రమైన శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి పార్లమెంటు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు... నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి.. అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ పాల్గోన్నారు. ఆనంతరం మద్దిమడుగు, మారేడుకు ఇప్పలపల్లి, చెన్నంపల్లి, చిట్లంగుంట్ల గ్రామాలలో ప్రచారం నిర్వహించడం జరిగింది.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గతంలో నాగర్కర్నూల్ పార్లమెంట్ పరిధిలో రెండు పర్యాయాలు ఎంపీగా పనిచేసిన నల్లమల్ల ప్రజలకు చాలా సుపరిచితులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అయినటువంటి డాక్టర్ మల్లు రవి నాగర్కర్నూల్ పార్లమెంట్ స్థానానికి ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉంటున్నారు కావున వచ్చే ఎన్నికల్లో అచ్చంపేట నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో మెజార్టీ వచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విచ్చేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ మల్లు రావు గారి గెలుపుతో నాగర్కర్నూల్ పార్లమెంట్ పరిధిలోనీ అచ్చంపేట నియోజక వర్గం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందు తుందని హామీ ఇస్తున్నాం వ్యక్తం చేశారు.మల్లు రవి గెలుపుతో కృష్ణ నదిపై బ్రిడ్జ్ మరియు మద్దిమడుగు ఇప్పలపల్లి ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్నటు వంటి సాగునీరు త్రాగునీరు సమస్యను మరియు నెట్వర్క్ సమస్యను కూడా గెలిచిన మూడు నెలల్లోనే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు... ఇక్కడ మల్లు రవి గెలుపుతో కేంద్రంలో భావి భారత యువ నాయకుడు ప్రధానిగా ఈ దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తాడు కాబట్టి మన నాగర్కర్నూల్ నుంచి మల్లు రవి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గతంలో నాగర్కర్నూల్ పార్లమెంట్ పరిధిలో రెండు పర్యాయాలు ఎంపీగా పనిచేసిన నల్లమల్ల ప్రజలకు చాలా సుపరిచితులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అయినటువంటి డాక్టర్ మల్లు రవి నాగర్కర్నూల్ పార్లమెంట్ స్థానానికి ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉంటున్నారు

# ‘కల్లు కాంపౌండ్ 1995’ ట్రైలర్ లాంచ్



ఎంటర్టైన్మెంట్ తోపాటు.. మంచి మెసేజ్ ఇస్తే సినిమాను ప్రేక్షకులు సూపర్ హిట్ చేస్తారు. అలాంటి కోవలో రాబోతున్న మూవీ ‘కల్లు కాంపౌండ్ 1995’. గణేష్, ఆయూషి పటేల్ జంటగా బ్లూ హారిజోన్ మూవీ ప్యాక్టరీ బ్యానర్ పై ప్రవీణ్ జెట్టి దర్శకత్వం వహిస్తున్న ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ‘కల్లు కాంపౌండ్ 1995’. పోసాని కృష్ణమురళి, జీవా, ప్రవీణ్, బాలచందర్, గౌతమ్ రాజు, చిట్టి బాబు కీలకపాత్రలు పోషించిన ఈ చిత్రాన్ని బుర్రా మల్లేష్ గౌడ్ (బొట్టు), శ్రీమతి హారిక జెట్టి, శ్రీమతి పిట్ల విజయలక్ష్మి సంయుక్తంగా నిర్మించారు. పోస్ట్ ప్రొడక్షన్ కంప్లీట్ చేసుకున్న ఈ సినిమా ట్రైలర్ లాంచ్ హైద్రాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తమ్మారెడ్డి భరద్వాజ ఈ మూవీ ట్రైలర్ ను లాంచ్ చేశారు.

అనంతరం దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ.. కల్లు కాంపౌండ్ టైటిల్ చాలా ఆసక్తిగా ఉంది. కల్లు కాంపౌండ్ వేదికగా చాలా పనులు జరుగుతుంటాయి. ఓ యధార్ధ సంఘటన ఆధారంగా తీసిన ఈ సినిమా సక్సెస్ కావాలని, టెక్నిషియన్స్ కి మంచి పేరు, నిర్మాతలకు డబ్బు రావాలని కోరుకుంటున్నానని అన్నారు.

అతిథి నటుడు రాంకీ మాట్లాడుతూ... తెలుగు చిత్ర పరిశ్రమ పాన్ ఇండియా స్థాయికి వెళ్లడం చాలా గర్వంగా ఉంది. కల్లు కాంపౌండ్ దర్శక నిర్మాతలు కూడా ఐదు భాషల్లో నిర్మించడం చాలా గొప్ప విషయం. వారి గట్స్ కి హ్యాట్సాప్ అన్నారు. చిన్న సినిమాలు హిట్ అవ్వాలి. హిట్టైతే చాలా మంది ముందుకోస్తారని చెప్పారు.

అతిథి దర్శకులు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ.. కల్లు కాంపౌండ్ సినిమా ట్రైలర్ , సాంగ్స్ చాలా క్వాలిటిగా తీశారు.కంటెంట్ ఉన్న కథలా అనిపిస్తోంది. దర్శక నిర్మాతల కమిట్ మెంట్ నాకు బాగా నచ్చింది. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు.

నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ... కల్లు కాంపౌండ్ రష్ చూశాక.. చిన్న సినిమా అనే ఫీలింగ్ కలగలేదు. ఓ పెద్ద సినిమా చూస్తున్న ఫీలింగ్ కలిగింది. దర్శకుడు ప్రవీణ్ జెట్టి పనితీరు బాగా ఉంది. ఫస్ట్ డైరెక్షన్ చేసినా.. చాలా క్వాలిటీగా తీశారు. ఈ సినిమా టైటిల్, సినిమా ప్రతి ఒక్కరికి కనెక్ట్ అవుతుందని అన్నారు.

చిత్ర హీరో గణేష్ మాట్లాడుతూ.. నేను పుట్టి, పెరిగింది బెంగుళూరు. కన్నడలో చాలా సినిమాలలో నటించాను. సోషల్ మీడియాలో ఆర్టిస్ట్ ల కోసం చూస్తుంటే జస్ట్ ఫార్వర్డ్ చేశాను. కథకు సరిగ్గా సరిపోతానని నమ్మి ఎటువంటి ఆడిషన్ లేకుండా నాతో సినిమా చేశారు దర్శక నిర్మాతలు. సినిమా చాలా బాగా వచ్చింది. 24 క్రాఫ్ట్స్ ఉన్న టెక్నిషియన్స్ సపోర్ట్ వల్ల సినిమాను సక్సెస్ ఫుల్ గా పూర్తి చేసామని అన్నారు.

చిత్ర దర్శకుడు ప్రవీణ్ జెట్టి మాట్లాడుతూ... కల్లు కాంపౌండ్ 1995 స్టోరీ డిఫరెంట్ గా ఉంటుంది. ఓ కొత్త సినిమా చూసిన ఫీలింగ్ ప్రేక్షకులకు కలగాలనే సంకల్పంతో ఈ సినిమా తీశాము. మంచి స్టోరీ చెప్పడమే కాదు. మంచి మెసేజ్ కూడా ఈ సినిమా ద్వారా చెప్పాము. మా సినిమా ట్రైలర్, సాంగ్స్ చూసి సీనియర్ టెక్నిషియన్స్ మెచ్చుకుంటున్నారు. చాలా ఆనందంగా ఉంది. మా టెక్నిషియన్స్ అందరి సపోర్ట్ తో సినిమా సక్సెస్ ఫుల్ గా బెటర్ అవుట్ పుట్ తీసుకోనిరాగలిగాం.. ఇది అన్ని వర్గాలకు నచ్చుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గోన్న ముఖ్య అతిథులు ప్రశాంత్ గౌడ్, విజయకాంత్ , శ్రవణ్ కుమార్ కొమ్మరెడ్డి, నటులు చిట్టిబాబు, పలువురు ప్రముఖులు చిత్రయూనిట్ కు అభినందనలు తెలిపారు.

హీరో, హీరోయిన్స్: గణేష్,ఆయూషి పటేల్

నటీనటులు: పోసాని కృష్ణమురళి, జీవా , ప్రవీణ్, బాలచందర్, గౌతమ్ రాజు, చిట్టి బాబు, అనంత్, జబర్దస్త్ అప్పారావ్, జబర్దస్త్ నవీన్, జబర్దస్త్ వినోద్.

# “భజే వాయు వేగం” సినిమా టైటిల్ రిలీజ్

యువి క్రియేషన్స్ సమర్పణలో హీరో కార్తికేయ గుమ్మకొండ నటిస్తున్న “భజే వాయు వేగం” సినిమా టైటిల్, ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్ ను సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేసిన సూపర్ స్టార్ మహేశ్ బాబు ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ మీద హీరో కార్తికేయ గుమ్మకొండ నటిస్తున్న “భజే వాయు వేగం” సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్, మోషన్ పోస్టర్ ను సూపర్ స్టార్ మహేశ్ బాబు సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ ఇంట్రెస్టింగ్ గా ఉన్నాయని తెలిపిన మహేశ్ బాబు..మూవీ టీమ్ కు బెస్ట్ విశెస్ అందించారు.

”భజే వాయు వేగం” సినిమాలో ఐశ్వర్య మీనన్ హీరోయిన్ గా నటిస్తోంది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ ఓ ముఖ్య పాత్రను పోషిస్తున్నాడు. ప్రశాంత్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. అజయ్ కుమార్ రాజు.పి. కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు.

”భజే వాయు వేగం” సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ లో క్రికెట్ బ్యాట్ తో హీరో కార్తికేయ పరుగులు పెడుతుండటం, మరోవైపు పెద్ద మొత్తంలో డబ్బు ఎగరడం కనిపిస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్ “భజే వాయు వేగం” సినిమా మీద ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తోంది. ఫ్రెష్ కంటెంట్ తో ప్రేక్షకులను ఎంగేజ్ చేసేలా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమవుతోంది. త్వరలోనే థియేట్రికల్ రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేయబోతున్నారు.

నటీనటులు - కార్తికేయ గుమ్మకొండ, ఐశ్వర్య మీనన్, రాహుల్ టైసన్, తనికెళ్ల భరణి, రవిశంకర్, శరత్ లోహితస్వ తదితరులు





# తెలుగులో ఫస్ట్ టైమ్ ఫిమేల్ ఓరియెంటెడ్ ఫిల్మ్ చేశా

## ‘హనుమాన్’ తరహాలో ‘శబరి’ని ప్రేక్షకులు ప్రమోట్ చేస్తారని నమ్ముతున్నా - వరలక్ష్మి శరత్ కుమార్



వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన సినిమా ‘శబరి’. మహర్షి కూండ్ల సమర్పణలో మహా మూవీస్ పతాకంపై మహేంద్రనాథ్ కూండ్ల నిర్మించారు. అనిల్ కాట్జ్ దర్శకుడు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో మే 3న సినిమా విడుదల అవుతోంది. శుక్రవారం ఐదు భాషల్లో ట్రైలర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి వరుణ్ సందేశ్ ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఆయన తెలుగు ట్రైలర్ విడుదల చేశారు. తమిళ ట్రైలర్ నిర్మాత మహేంద్రనాథ్ విడుదల చేశారు.

వరలక్ష్మి శరత్ కుమార్ మాట్లాడుతూ... “తెలుగులో ఫస్ట్ టైమ్ ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమా చేశా. తన క్యారెక్టర్ చుట్టూ నడిచే సినిమా చేయడం ఏ నటి అయినా సరే ఎగ్జైట్ అవుతుంది. ఇప్పుడు ప్రేక్షకులు మంచి టాక్ వస్తే సినిమాలు చూస్తున్నారు. గుడ్ కంటెంట్ ఉంటే చూస్తున్నారు. ‘శబరి’ ట్రైలర్ చూడటం థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్. లీడ్ రోల్ చేశా కనుక కథ నాకు తెలుసు. ట్విస్ట్స్, టర్న్స్ పెట్టి ప్రజెంట్ చేశారు. నాకు ట్రైలర్ నచ్చింది. ఈ సినిమా గురించి చెప్పే ముందు నిర్మాత మహేంద్రనాథ్ గారి గురించి చెప్పాలి. నేను ఈ సినిమాకు సంతకం చేసేటప్పటికి నాకు ఇన్ని విజయాలు లేవు. ఇంత పెద్ద పేరు రాలేదు. సినిమాలు చేస్తున్నాను. నిర్మాతగా తొలి ఫస్ట్ ప్రాజెక్ట్ అయినా ఫిమేల్ ఓరియెంటెడ్ కథను నమ్మి రాజీ పడకుండా సినిమా చేశారు. బడ్జెట్ ఎక్కువైనా బాక్సాఫీస్ రెవెన్యూ వస్తుందా? మార్కెట్ ఎంత? అని ఆలోచించకుండా సినిమా బాగా రావాలని ఖర్చు చేశారు. వండర్ ఫుల్ స్క్రిప్ట్ నా దగ్గరకు తీసుకు వచ్చిన దర్శకుడు అనిల్ గారికి థాంక్స్. తన బిడ్డను కాపాడడం కోసం తల్లి ఏం చేసిందనేది కథ. సినిమా బావుంటే చూసే తెలుగు ప్రేక్షకులకు థాంక్స్. ‘హనుమాన్’ సినిమాను అంత పెద్ద హిట్ చేసింది తెలుగు ప్రేక్షకులే. ఈ ‘శబరి’ని కచ్చితంగా ప్రమోట్ చేస్తారని నమ్మకం ఉంది. ఇది స్ట్రెయిట్ ఫార్వార్డ్ థ్రిల్లర్. ఎడ్జ్ ఆఫ్ ది సీట్ థ్రిల్ ఇస్తుంది. చాలా రోజుల తర్వాత ఈ సినిమాలో డ్యాన్స్ చేశా. ఈ సినిమా మహేంద్రనాథ్ గారి కోసం పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను. ఆయనకు విజయాలు వస్తే కొత్తవాళ్లకు అవకాశాలు ఇస్తారు. ప్రేక్షకులు థియేటర్లకు వెళ్లి ఈ సినిమా చూడాలని కోరుతున్నాను” అని అన్నారు.

వరుణ్ సందేశ్ మాట్లాడుతూ... “నిర్మాత మహేంద్రనాథ్ గారి కోసం ఇక్కడికి వచ్చాను. నేను చాలా సినిమాలు చేశా. చాలా మంది దర్శక నిర్మాతలతో ట్రావెల్ అయ్యాను. మహేంద్ర గారు ఇతరులకు ఇచ్చే గౌరవం చూసి, ఆయన వ్యక్తిత్వానికి నేను ఫిదా అయ్యా. ఆయనతో నేను ఓ సినిమా చేస్తున్నా. ‘మైఖేల్’ సినిమాలో నేను, వరలక్ష్మి గారు నటించాం. అయితే, మా కాంబినేషన్ సీన్స్ లేవు. ఆవిడతో కలిసి నటించాలని కోరుకుంటున్నాను. ‘శబరి’ ట్రైలర్ బావుంది. మే 3న సినిమా విడుదల అవుతోంది. ప్రేక్షకులు అందరూ థియేటర్లలో చూసి సినిమాను పెద్ద సక్సెస్ చేయాలని కోరుతున్నాను” అని అన్నారు.

నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల మాట్లాడుతూ... “ఈ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన వరుణ్ సందేశ్ గారికి థాంక్స్. నా రెండో సినిమా ఆయనతో చేస్తున్నా. ఆ తర్వాత మూడో సినిమా అమర్ దీప్ హీరోగా చేస్తున్నాను. ఆయనకూ థాంక్స్. ఈ ‘శబరి’కి వస్తే... వరలక్ష్మి శరత్ కుమార్ గారి పెర్ఫార్మన్స్ గురించి అందరూ చెబుతారు. ఆవిడ ఆఫ్ స్క్రీన్ బిహేవియర్ గురించి చెబుతా. మేం కొడైకెనాల్ షెడ్యూల్ చేశాం. వంద మందితో 15 రోజుల షెడ్యూల్ ప్లాన్ చేశాం. రెండో రోజు వర్షంలో ఒక సీన్ తీయాలని ప్లాన్ చేశాం. ఆ రోజు ఆవిడ రెయిన్ సీన్ చేయనని చెప్పారని కో డైరెక్టర్ వంశీ చెప్పారు. నేను అప్ సెట్ అయ్యాను. అరగంట తర్వాత మళ్లీ వచ్చారు. ‘వంద మందితో ఈ షెడ్యూల్ ప్లాన్ చేశారు. రెండో రోజు ఈ సీన్ చేయడం వల్ల నేను సిక్ అయితే నిర్మాతకు ఎంత లాస్? ఆయన ఏమైపోతారు? ఆలోచించారా? లాస్ట్ డే ఈ సీన్ పెట్టండి. నేను చేస్తాను’ అని మేడం చెప్పారని చెప్పాడు. నిర్మాత గురించి ఆలోచించే ఆరిస్టులు ఉండాలి. నిర్మాత బతికి ఉంటేనే ఆర్టిస్టులు ఉంటారు. సినిమా ఉంటేనే ఆర్టిస్టులు ఉంటారు. మే 3న ఈ సినిమా విడుదల అవుతోంది. నిర్మాతగా నా తొలి సినిమా ఇది. మరిన్ని సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను” అని చెప్పారు.

నటుడు శశాంక్ మాట్లాడుతూ... “చాలా రోజుల తర్వాత ప్రేక్షకుల ముందుకు వస్తున్నా. ఆనందంగా ఉంది. నాకు ఏప్రిల్ 11 మెమరబుల్ డే. నా తొలి సినిమా ‘ఐతే’ 21 ఏళ్ల క్రితం ఈ రోజే విడుదల అయింది. అదే రోజు ‘శబరి’ ట్రైలర్ విడుదల అయింది. సో, నాకు డబుల్ స్పెషల్. నేను కూడా ట్రైలర్ ఇప్పుడే చూశా. స్టన్నింగ్ ట్రైలర్. ఇంత అద్భుతంగా ఉంటుందని ఊహించలేదు. సినిమాలో నేను నటించా కాబట్టి విడుదల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను. ఈ సినిమాలో లాయర్ రోల్ చేశా. మే 3న థియేటర్లకు వెళ్లి చూడండి. నిర్మాత మహేంద్రనాథ్ కోసం సినిమా బిగ్గెస్ట్ సక్సెస్ సాధించాలి. వరలక్ష్మి శరత్ కుమార్ పవర్ హౌస్ పెర్ఫార్మర్. ఆవిడ పెర్ఫార్మన్స్ చూసి స్టన్ అవుతారు” అని అన్నారు. అమర్ దీప్ మాట్లాడుతూ... “మా కాలేజ్ డేస్ లో వరుణ్ సందేశ్ అన్న అంటే ‘హ్యాపీ డేస్’, ‘కొత్త బంగారు లోకం’ సినిమాలు గుర్తొస్తాయి. శశాంక్ అన్న అంటే ‘సై’. ఫణి గారి కామెడీ టైమింగ్ సూపర్. నేను చూసిన వరలక్ష్మి గారి మొదటి సినిమా ‘తారై తప్పటి’. ఆ సినిమా చూశాక ఏ హీరోయిన్ అయినా సరే ఇటువంటి పెర్ఫార్మన్స్ చేస్తారా అనేలా ఉంటుంది. ఆవిడ నటించిన ‘శబరి’ పెద్ద హిట్ కావాలి. నిర్మాత మహేంద్రనాథ్ గారిది గోల్డెన్ హార్ట్. హడావిడిగా ఏదీ చేయనివ్వరు. ప్రతిదీ చక్కగా చేసే వరకు టైం ఇస్తారు. ‘శబరి’ టీం అందరికీ ఆల్ ది బెస్ట్” అని అన్నారు.

నటుడు ప్రభు మాట్లాడుతూ... “సినిమా మొదలైనప్పుడు నాకు చిన్న కథ చెప్పారు. ఆ కథకు, ఇప్పుడు చూసిన ట్రైలర్ కు పొంతన లేదు. ట్రైలర్ బీభత్సంగా ఉంది. వండర్ ఫుల్ ట్రైలర్. ఈ సినిమాలో మంచి క్యారెక్టర్ చేశా. బాక్సాఫీస్ దగ్గర ఈ సినిమా భారీ విజయం సాధించాలని ఆశిస్తున్నాను” అని చెప్పారు.

ఈ కార్యక్రమంలో నటుడు ఫణి, సినిమాటోగ్రాఫర్ నాని చమిడిశెట్టి, ఆర్ట్ డైరెక్టర్ ఆశిష్ తేజ్, కాస్ట్యూమ్ డిజైనర్ మానస నున్న, కొరియోగ్రాఫర్ రాజ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హిలేరియస్ క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ ‘పారిజాత పర్వం’ ట్రైలర్



స్టార్ యాంకర్ సుమ కనకాల లాంచ్ చేసిన చైతన్య రావు, సునీల్, శ్రద్ధా దాస్, సంతోష్ కంభంపాటి, వనమాలి క్రియేషన్స్, హిలేరియస్ క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ ‘పారిజాత పర్వం’ ట్రైలర్

చైతన్య రావు, సునీల్, శ్రద్ధా దాస్, మాళవిక సతీశన్ ప్రధాన పాత్రలలో వనమాలి క్రియేషన్స్ బ్యానర్ పై సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో మహీధర్ రెడ్డి, దేవేష్ నిర్మిస్తున్న హిలేరియస్ క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ ‘పారిజాత పర్వం’. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది

తాజాగా మేకర్స్ ట్రైలర్ తో ముందుకు వచ్చారు. స్టార్ యాంకర్ సుమ కనకాల ట్రైలర్ ని లాంచ్ చేశారు. ‘కేక్ కట్ చేసేటప్పుడు లైట్స్ అర్పుతారట, మళ్ళీ లైట్స్ వేసేలోపు కేక్ తో పాటు వాళ్ళ ఆవిడ కూడా మన బండిలో వుండాలి’ అంటూ కిడ్నాప్ ప్లాన్ ని సునీల్ తన గ్యాంగ్ తో చెబుతుండగా మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ’కిడ్నాప్ ఈజ్ ఎన్ ఆర్ట్’అనే ట్యాగ్ లైన్ ని జస్టిఫై చేస్తూ ఇందులో చూపించిన సన్నివేశాలు హిలేరియస్ గా వున్నాయి. చైతన్య రావు, సునీల్, శ్రద్ధా దాస్.. ఇలా సినిమాలోని ప్రధాన పాత్రల చుట్టూ నడిపిన కిడ్నాప్ సీక్వెన్స్ లు హైలెట్ గా ఉంటూ కథపై చాలా క్యురియాసిటీని పెంచాయి. యాక్షన్, కిడ్నాప్ డ్రామా, ఫన్ ఇలా అన్నీ ఎలిమెంట్స్ తో ట్రైలర్ అలరించింది. ట్రైలర్ చివర్లో వైవా హర్ష చెప్పిన సినిమా రివ్యూ హిలేరియస్ గా వుంది. చైతన్య రావు, సునీల్, శ్రద్ధా దాస్ అందరూ తమ ఫెర్ఫార్మెన్స్ తో కట్టిపడేశారు.

దర్శకుడు సంతోష్ కంభంపాటి హిలేరియస్ కిడ్నాప్ డ్రామాని ప్రేక్షకులకు అందించబోతున్నారని ట్రైలర్ చూస్తే అర్ధమౌతుంది. ట్రైలర్ లో వినిపించిన పాట, నేపథ్య సంగీతం క్యాచిగా ఉంటూ ఫన్ ని మరింతగా ఎలివేట్. బాల సరస్వతి కెమరావెన్ పనితనం ఆకట్టుకుంది. విజువల్స్, నిర్మాణ విలవలు ఉన్నతంగా వున్నాయి. మొత్తానికి ట్రైలర్ సినిమాపై ఆసక్తిని మరింతగా పెంచింది.

సశాంక్ వుప్పుటూరి ఎడిటర్ గా ఉపేందర్ రెడ్డి ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్న ఈ చిత్రానికి అనంత సాయి సహా నిర్మాత.ఏప్రిల్ 19న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

తారాగణం: సునీల్, శ్రద్ధా దాస్, చైతన్య రావు, మాళవిక సతీశన్, వైవా హర్ష, శ్రీకాంత్ అయ్యంగార్, సురేఖ వాణి, సమీర్, గుండు సుదర్శన్ , జబర్దస్త్ అప్పారావు, టార్జాన్ , గడ్డం నవీన్, తోటపల్లి, మధు, జబర్దస్త్ రోహిణి

# రామాయణం తియ్యబోతున్న రాకింగ్ స్టార్

రాకింగ్ స్టార్ యాష్ నిర్మాణ సంస్థ మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్, అలాగే నమిత్ మల్హోత్రా నిర్మాణ సంస్థ ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్ కలిసి రామాయణాన్ని నిర్మించబోతున్నారు.

ఇప్పటి వరుకు ఎన్ని రామాయణాలు వచ్చిన ఏది కచ్చితమైన రామాయణం అనేది తెలిదు, కాని ఇప్పుడు అసలిన రామాయణాన్ని తియ్యబోతున్నాం అని రెండు నిర్మాణ సంస్థలు ఒకటయ్యాయి. అవే ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్

మంచి విషన్ ఉన్న నిర్మాతగా పేరు తెచ్చుకున్న నమిత్ మల్హోత్రా, రాకింగ్ స్టార్ యాష్ తో కలిసి రామాయణాన్ని నితేష్ తివారి దర్శకత్వంలో, ఆఔఇఉ విశువల్ ఎఫెక్ట్స్ కూడా ఇప్పటి వరుకు ఎప్పుడు చూడని సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ఇస్తామని చెప్పారు.

నమిత్ మల్హోత్ర మాట్లాడుతూ: ఙూ, ఙఐ, ఇండియా ఇలాంటి దేశాల్లో వ్యాపారాలు చేసి, కమర్షియల్ సక్సెస్ తెచ్చుకుని, ఆస్కార్ వరుకు వెళ్లి, ఇలా నా జీవితం లో నేను చేసిన జర్నీ ప్రకారం ఇప్పుడు నేను మన దేశ ప్రగతి అయిన రామాయణాన్ని తియ్యడంలో న్యాయం చెయ్యగలను అని అనిపిస్తుంది. ఎక్కడో కర్ణాటక నుండి ఈరోజు ప్రపంచం గర్వించే ఐఉఈ 2 వరుకు, యష్ చాలా కష్టపడ్డాడు, ఇలాంటి ఒక ప్రాజెక్ట్ ను ప్రపంచ వేదిక మీద ప్రెసెంట్ చెయ్యాలి అంటే అది యష్ లాంటి వారితనే సాధ్యం. యష్ మాట్లాడుతూ: నాకు ఎప్పటి నుండో ఉన్న కల, మన భారతీయ సినిమాని ప్రపంచ వేదిక మీద ఉంచాలని, నమిత్ నేను రామాయణం చేస్తే బాగుంటుంది అని చాలా సార్లు అనుకున్నాం, కాని అంత పెద్ద సబ్జెక్టు తియ్యాలి అంటే అది మాములు విషయం కాదు, బడ్జెట్స్ కూడా సరిపోవు అందుకే నేను కూడా కో ప్రొడ్యూసర్ చెయ్యాలనుకున్నాను. రామాయణానికి నా మనసులో ఒక సుస్థిర స్థానం ఉంది. దాని కోసం ఎంతైనా కష్టపడతాను. ప్రపంచ వేదికలో ప్రేక్షకులకి మంచి అనుభూతిని ఇస్తాను. నితీష్ తివారి దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. రామాయణం అనేది మన జీవితాలకు ముడి పడి ఉంటుంది, మనం నమ్ముతున్నాం, మనకి రామాయణం తెలుసు, అందులో జ్ఞానం, భావజాలం ఇలా ఎన్నో లేయర్స్ ఉంటాయి. మా విషన్ ఏంటి అంటే గ్లోబల్ స్టేజి మీద ఈ అద్భుతమైన రామయణాన్ని వెండి తేరా మీద చూపించాలి. అందులో ఉన్న ఎమోషన్స్, వాల్యూస్ అన్ని కూడా, రామాయణం యొక్క జర్నీ ని ప్రపంచం అంతా చూపించాలి.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**